IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

https://epaper.suryavastavam.com
సోమవారం | 8 జూలై 2024 | విజయవాడ
సంపుటి 1 | సంచిక 32
పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com





హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తలు ఉద్దేసించి మాట్లాడుతున్న టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## నన్ను జైల్లో పెట్టినప్పుడు నాకు మద్దతుగా నిలిచిన

# మీ అందరి కృతజ్ఞతలు

-తెలంగాణ గడ్డపై టీడీపీకి పూర్వవైభవం వస్తుంది
-త్వరలోనే తెలంగాణలో పార్టీ పునర్‌నిర్మాణం-చంద్రబాబు
-అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తాం-చంద్రబాబు
-తెలుగుజాతి ఉన్నంతవరకు టీడీపీ జెండా రెపరెపలాడుతుంది
-తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష
-తెలంగాణ, ఏపీ నాకు రెండు కళ్లు లాంటివి
-చంద్రబాబు

- టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

**హైదరాబాద్, సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి:** నన్ను జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడితే, హైదరాబాద్‌లో ఇక్కడ ప్రజలు ముందుకొచ్చి నాకు మద్దతుగా నిలిచిన తీరు నేను మర్చిపోలేనన్నారు.ఆదివారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ కు వచ్చిన టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఘనస్వాగతం పలికిన తెలంగాణ టీడీపీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేనే లేఖ రాసాను. తెలంగాణా ముఖ్యమంత్రి సానుకూ లంగా స్పందించారు. తెలుగు వారు ఐకమత్యంగా ఉండాలి.. రెండు రాష్ట్రాలు వేరైనా, ఎవరి పాలన వారిదైనా, ఎవరైనా మన తెలుగు వారి జోలికి వస్తే మాత్రం, మేము ఒకటే అని కలిసికట్టుగా పోరాడి సాధించుకోవాలి.రెండు రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని కొంత మంది కోరుకుంటున్నారు. వాళ్ళ ధోరణి మారాలి. ఇంకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక సైకో భూతం పట్టుకుని ఇంకా వేలాడుతోంది.పారిశ్రామికవేత్తలు ఆలోచిస్తున్నారు. ఆ భూతాన్ని భూస్థాపితం చేసే బాధ్యత నాది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టమని కోరుతున్నాన్నారు.భవిష్యత్‌లో తెలుగువారు ఎక్కడు ఉన్నా అందరూ కలసిమెలసి ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

## ఒక్క మెసేజ్‌తో సమస్య పరిష్కారం



7 లో

మంత్రి లోకేష్ చొరవతో దివ్యాంగ విద్యార్థుల సమస్య పరిష్కారమైంది తన వాట్సప్‌కి వచ్చిన ఒక మెసేజ్ ని సీరియస్‌గా తీసుకొని సమస్య యుద్ధ ప్రాతిపదికన మంత్రి లోకేష్ పరిష్కరించడంతో దేశవ్యాప్తంగా ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సంస్థల్లో 25 మంది దివ్యాంగ విద్యార్థులు సీట్లు సాధించారు.



గుజరాత్‌లోని సూరత్ నగరంలో కూలిన ఆరు అంతస్తుల భవనం ఈ ఘటనలో ఏడుగురు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు



## జగన్నాథ రథయాత్ర ప్రారంభం

ఒడిశాలోని పూరిలో జగన్నాథ రథయాత్ర ప్రారంభమైన సమయంలో తొక్కిసలాట లాంటి పరిస్థితి నెలకొంది



కప్పట్రాళ్ల హత్య కేసు....

## నిర్దోషులుగా ప్రకటిస్తూ హైకోర్టు సంచలన తీర్పు

7 లో




## ఏపీలో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టంకడతారు-కేవీపీ

వివరాలు-7లో

## కేసీ కెనాల్ ఉపకాల్వకు షట్టర్ ఏర్పాటు చేయాలి

**చెన్నూరు, సూర్య వాస్తవం:** చెన్నూరు మండలంలోని శివాల్ పల్లె నుండి బుడ్డాయి పల్లె మీదుగా ప్రవహిస్తున్న కేసి ఉపకాలవకు షట్టర్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు .షట్టర్ లేకపోవడంతో నీరు వృధా అవుతుందని తెలియజేశారు.ఈ కాలువ ద్వారా షట్టర్ లేని బుడ్డయిపల్లి, ఉప్పరపల్లె, శివాలపల్లె ,చెన్నూరు,గోపవరం భూములకు నీటి వసతి కలుగుతుందని అన్నారు. ఈ విషయంపై పలుమార్లు కేసి అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు.షట్టర్ ఏర్పాటు చేయడంపై జరగబోయే చెన్నూరు మండలం సర్వసభ్య సమావేశంలో కమలాపురం ఎమ్మెల్యే తో పాటు పలువురు అధికారులకు వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు కావున షటరు ఏర్పాటుచేయడం పై సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు ,లేకపోతే కేసి ఉపకాలువ నీళ్లు వృధా కావడంతోపాటు గ్రామాల్లోని చుట్టుపక్కల నీరు నిలువ ఉండడం జరుగుతుందన్నారు.వర్షాకాలం కావడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తడు తలెత్తుతున్నాయని రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





లైనింగ్ దెబ్బతిన్న కేసీ కెనాల్ ఉప కాలువ



సూర్య వాస్తవం

## 26 జిల్లాల రాష్ట్ర బీసీ కార్యవర్గ సమావేశం

**కడప సూర్య వాస్తవం:** ఈ సమావేశంలో 26 జిల్లాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులందరూ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మనము ఎన్నికల సందర్భంగా మహా కూటమికి సంపూర్ణ మద్దతు ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఏర్పాటు చేయుటలో బీసీలు ప్రముఖ పాత్ర పోషించడం జరిగింది. అందువలన మన బీసీలకు నామినేటెడ్, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ అమలు చేసే విదంగా చర్యలు చెప్పొట్టాలని,అన్నిజిల్లాలలో బీసీ భవన నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.... అంతేకాకుండా ఈనెల 15 తారీకున కేశన శంకర్రావు గారి జన్మదిన పురస్కరించుకొని అన్ని జిల్లాలలో సేవా కార్యక్రమాలు చేయాలని కార్యవర్గం తీర్మానించడం జరిగినది.రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ సలహాదారులు బ్రహ్మానందచారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కడప జిల్లా నుండి ... జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రేవల్ల మునిరత్నం గౌడ్, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ మరియు వాయిద్య కళాకారుల జిల్లా అధ్యక్షులు ఎగువ గడ్డ రంగయ్య, మరియు కమిటీ ఉపాధ్యక్షులు సుంకర శివ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు మున్సిపాలిటీ పరిది 22 వార్డు జోసెఫ్ పేట లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30 వసంతాల పూర్తి చేసుకున్న సందర్బంగా మరియు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు , బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారి 60వ జన్మదిన సందర్బంగా మైదుకూరు పట్టణం 22 వార్డు లోని జోషఫ్ పేట నందు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నియోజక వర్గ నాయకులు కైపు భాస్కర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకుడు యల్లుగాళ్ళ బాలాజీలి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. ఎం ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు కే ఎన్ రాజు మాదిగ పాల్గొని ప్రతి మాదిగ పల్లె లో ఎమ్మార్పీఎస్ జెండా ను ఆవిష్కరణ చేయాలనీ పిలుపునిచ్చారు. జిల్లా నాయుకురాలు నాగిపోగు జిల్లా ప్రధాన కార్యధర్శి. ఓబన్న నాయుకులు పొట్టిపోగు ప్రభాకర్ ఎం ఎస్ ప పట్టణ అధ్యక్షులు గద్దె నరసింహులు, ఎం ఎస్ పి మండల నాయుకులు నాగిపోగు హరి,పోతూలూర, తిప్పగాళ్ల పుల్లయ్య, ఎమ్మార్పీఎస నాయుకులు గజ్జల ప్రవీణ్ కుమార్ , ఎం ఈ ఎఫ్ మాజీ నాయుకులు గజ్జల ఆనందరావు, ప్రసాద్ ,కైపు జయన్న, కైపు బాలరాజు విద్యార్థులు కృష్ణవేణి,. రేస్మా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థ సేవలు మరింత విస్తృతం చేయాలి
### - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** మానవతా సంస్థ సేవలు మరింత విస్తృతం చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక దొరసానిపల్లె రోడ్డులోని సరస్వతి విద్యామందిరంలో మానవత స్వచ్ఛంధ సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసమానవతా సంస్థ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ కళావతి, ఆత్యాద్మిక ప్రవచానకర్త సరస్వతి మాతాజీ, స్వామి శివదర్శనానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్ బాబుని కలిసిన టీడీపీ యువకులు



**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణం కొత్తపేట రామాపురం లో ఆదివారం టీడీపీ యువకులు జగదీష్,తేజేష్,అనిల్,నవీన్,నాగేష్, హేమంత్,అర్జున్ కలిసి విచ్చేసి రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువ కప్పి సత్కరించారు

## అంతర్జాతీయ అథ్లెట్స్ ఛాంపియన్‌కు సన్మానం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):**ఈనెల 5వ తేదీన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో 200 మీటర్ల పరుగు పందెంలో మేడా రామకృష్ణ బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు. అయోధ్యలోనిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ స్టేడియంలో ఆరు దేశాల నుండి 18 మంది క్రీడాకారులు పోటీపడిన ఈ విభాగంలో విజయవాడ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మేడా రామకృష్ణ బంగారు పతకం సాధించడం చాలా గర్వకారణమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయనను డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ శిక్షణ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పంజగల మధుసూధన్ బాబు, డాక్టర్



కూరపాటి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విజయ మోహన్ రెడ్డి, పద్మావీరన్న, సురేష్, జయరాం, శేఖర్, కొరెజ్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్న నూతన జిల్లా కలెక్టర్ శ్రీధర్

**అన్నమయ్య సూర్య వాస్తవం:**రాష్ట్ర ప్రభుత్వం అన్న మయ్య జిల్లా నూతన కలెక్టర్ గా నియమించిన శ్రీధర్ చామకూరి, ఐఏఎస్ ఆదివారం ఉదయం రాయచోటి నందలి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేదమంత్రోచ్చారణలతో జిల్లా కలెక్టర్ ను ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామిని, భద్రకాళి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కలెక్టర్ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అన్నమయ్య జిల్లా సుభిక్షంగా ఉండాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం అర్చకులు కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాధ్ ఆలయ విశిష్టత గురించి కలెక్టర్కు వివరించారు. అనంతరం నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడానికి కలెక్టరేట్ కు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి డివి రమణారెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 20 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**టి.సుండుపల్లె, సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు... చేసే అల్లరిస్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు వారితో కలిసి ఆడిన ఆటలు...చిన్న చిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 20 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు. 2004-05 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వాట్సప్ వేదికగా ఆరు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్య బోధన చేసిన టీచర్లను సాదరంగా ఆహ్వానించారు.చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డవారు.. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషాలను గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ..తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. చనిపోయిన తోటి మిత్రులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా



హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 20 సంవత్సరాల క్రితం పాఠాలు చెప్పిన తమను గుర్తుంచుకుని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పూర్వ విద్యార్థులను కొనియాడారు. రిటైర్మెంట్ అయి వివిధ ప్రాంతాల్లో స్థిర పడ్డా తమను ఇక్కడికి తీసుకురావడం ఆనందాన్ని కలిగించిందని, విద్యార్థుల ప్రేమకు చాలా సంతోష పడుతున్నామని వెల్లడించారు. పూర్వ విద్యార్థి, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి ధర్మానాయక్ మాట్లాడుతూ.. 20 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా కలిసేందుకు ఆరు నెలలు పాటు కష్టపడ్డామని, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ అందరినీ ఒక్కచోటుకు చేర్చడానికి తీవ్రంగా శ్రమించామన్నారు. కష్ట పడితే ఫలితం దక్కుతుందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని, సంఘటిత కృషితో 2004-05 బ్యాచ్ విద్యార్థుల్లో 70 శాతం మంది హాజరుకావడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ధర్మ నాయక్, నాగార్జున్, నాగరాజు, జయప్రకాష్, రఘు, వసంత, సింధూరి, శివకళ, రామ్మోహన్, ఓబుల్ సుబ్బయ్య, మౌలాలి, భాస్కర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలకు రావలసిన పథకాలు అందేలా చూస్తాం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):**ప్రభుత్వం ద్వారా పద్మశాలీలకు రావలసిన పథకాలు అందేలా చూస్తామని రాయలసీమ ప్రాంతీయ పద్మశాలీయ సంఘం సమావేశంలో పద్మశాలీయ సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో కడప జిల్లా పద్మశాలియ సంఘం ఆధ్వర్యంలో రాయలసీమ ప్రాంతీయ పద్మశాలియ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలియ సంఘం అభివృద్ధి కుల బంధువుల అభివృద్ధిపై చర్చించి కొన్ని అంశాలను తీర్మానించారు. ప్రధానంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవాలయం సమీపంలో పద్మశాలియ నిత్య అన్నదాన సత్రం స్థల సేకరణ మరియు ఆంధ్ర ప్రదేశ్ పద్మశాలియ సంఘం ఏర్పాటు, అలాగే ప్రభుత్వం ద్వారా పద్మశాలీలకు రావలసినటువంటి ప్రభుత్వ పథకాలు కులభాంధవులకు చేరేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. రాష్ట్రంలోని పద్మశాలియ కుల బాంధవులను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే మన లక్ష్యమని వివరించారు. అలాగే కడప జిల్లా పద్మశాలియ మహిళా విభాగం అధ్యక్షురాలిగా గునిశెట్టి సునంద, కడప జిల్లా పద్మశాలియ డాక్టర్స్ విభాగం అధ్యక్షుడిగా డాక్టర్ తనికంటి ముని రామ్ ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంకతి లక్ష్మీనారాయణ, వద్ది నరసింహులు, నందం లక్ష్మణ్ కుమార్, మదతనపల్లి ఓబులపతి, భీమునిపల్లి వెంకట సుబ్బయ్య, జివి నాగేశ్వర రావు, గుత్తికొండ



ధనుంజయ రావు, బల్లా పరమేష్, నారాయణ వెంకట నారాయణ, చెన్నా వెంకట కృష్ణయ్య, మేరువ వెంకట నరసింహ మూర్తి, బోగా ఆనంద్, మేరువ పెంచలయ్య, సోము జానకి రామయ్య, అగ్గారపు శ్రీనివాసులు, సందాల జయ పెరుమాళ్, గునిశెట్టి సాయి, గునిశెట్టి సురేష్ బాబు, గంజి సదానంద, జనపాటి సింగరయ్య, జలదుర్గం మునుస్వామి, మేరువ ప్రసాద్, చెన్నా చంద్ర బాబు, సాదు అశోక్, చెన్నా రంగస్వామి, బూసా బాలయ్య, జక్క లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దర్శించాల్సిన క్షేత్రం రామేశ్వరం

### -దర్శించిన వారికి ముక్తిని ప్రసాదించే ముక్తి రామేశ్వరం
### -సాక్షాత్తు శ్రీరామునిచే ప్రతిష్టించబడిన సైకత లింగం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): కాశీగా పేరుగాంచి దర్శించిన ప్రతి ఒక్కరికి పాపాలను హరించి ముక్తిని ప్రసాదించే మహి మాన్విత క్షేత్రం ప్రొద్దుటూరులోని ముక్తి రామేశ్వరం అని, ప్రతి ఒక్క మానవుడు తన జీవిత కాలంలో ఒక్కసారైనా తప్పనిసరిగా దర్శించి తీరాల్సిన క్షేత్రం ఈ ముక్తి రామేశ్వరం అని పెద్దలు చెబుతుంటారు. ఇక్కడ వున్న శివలింగాన్ని సాక్షాత్తు ద్వాపర యుగంలో శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్ఠించాడని లోకోక్తి. ప్రొద్దుటూరు ప్రజలు, పురాణాల నుండి ప్రాచు ర్యంలో వున్న కథనం ప్రకారం.... ద్వాపర యుగంలో శ్రీరామ చంద్రుల వారు రావణాసురున్ని సంహరించి సీతాదేవిని తీసుకొని అయోధ్యకు బయలుదేరుతున్న సమయంలో ప్రొద్దుటూరులో కొద్ది సేపు బస చేశారని, ఆ సమయంలో సద్బ్రాహ్మ ణుడైన రావణాసురున్ని, శివభక్తుడిని చంపాననే బాధ ఆయనను కలచి వేయడంతో మునివర్యులను వేద పండితులను కలిసి తనకు మనశ్శాంతి దక్కాలంటే, బ్రహ్మణ హత్యా దోషం తొలగిపోవాలంటే చేయాల్సిన కార్యాలు గురించి తెలియజేయాలని కోరగా.. రావణుడు పరమ శివభక్తుడు కావడంతో కైలాసం నుండి శివలింగాన్ని తీసుకొని వచ్చి ప్రతిష్ఠించాలని ఆదేశించగా ఆయనను హనుమకు తెల్లవారుజాము లోపు శివలింగాన్ని తీసుకురమ్మని కోరాడని, మార్గమధ్యంలో జరిగిన ఆలస్యం వలన సమయానికి చేరుకోలేక పోవడంతో శ్రీరాముడు ప్రొద్దుటూరు పరమ పావన నది పినాకినీ పెన్నా) నది సమీపంలోని ఇసుకతో సైకత లింగాన్ని చేసి ప్రతిష్ఠించాడని పెద్దలు చెబుతుంటారు. శ్రీరామ చంద్రుల వారు ప్రతిష్టించిన శివ లింగం కావడంతో ఈ లింగానికి రామలింగేశ్వర స్వామి అని, రాముడు, శివుని పేర్లు కలుపుకొని ఈ క్షేత్రానికి రామేశ్వరం అని, శ్రీరామ చంద్రుడు, సీతా, లక్ష్మణ, హనుమ సమేతంగా నడియాడిన నేల కావ డంతో ఈ క్షేత్రాన్ని పరమ పావన క్షేత్రంగా అభివర్ణిస్తారు. శ్రీరామచంద్ర మూర్తిచే ప్రతిష్ఠించబడిన ఈ సైకత లింగాన్ని దర్శిస్తే సకల పాపాలు తొలిగి ముక్తి లభిస్తుందని పురాణాల ద్వారా, పెద్దల ద్వారా తెలుస్తోంది. రామలింగేశ్వరాలయంలో ప్రతి సంవ త్సరం కార్తీక, మాఘ మాసాలలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించడంతో తలనీలాలు సమర్పించు కుంటుం టారు. ప్రత్యేక్యంగా స్వామి వారికి తిరుణాళలు కూడా నిర్వహించడం విశేషం. అంతేకాక ప్రతి సోమవారం కూడా స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు అభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తారు.

**కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు, విశేషంగా బ్రహ్మోత్సవాలు, దసరా**

కాగా ప్రొద్దుటూరులోని ముక్తి రామే శ్వరాలయంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో స్వామి వారికి కార్తీక మాసంలో నాలుగు సోమవారాల పాటూ స్వామి వారికి ప్రత్యేక జల, క్షీర, పంచామృతాభిషేకాలు, రుద్రా భిషేకం, బిల్వాభిషేకం, మారేడు దళాలతో ప్రత్యేక పూజలు, పూల అలంకారాలు తదితర పూజలను నిర్వహిస్తారు. అదే విధంగా స్వామి వారికి వేసవి కాలంలో వైశాఖ మాసంలో వైభవోపేతంగా 10 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. వీటితో ప్రొద్దుటూరు పేరు వినగానే గుర్తొచ్చేది దసరా ఈ పర్వదినాన్ని కూడా 10 రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో స్వామి వారి భక్తాదులతో పాటూ పట్టణం, పరిసర ప్రాంతా లలోని ప్రజలు కూడా పాల్గొంటారు. ఇంతటి మహిమలు కలిగిన ఈ ప్రొద్దుటూరులోని రామలింగేశ్వ రాలయాన్ని ప్రతి ఒక్కరు కనీసం ఒక్కసారైనా దర్శించి తీరాల్సిందే





## నిఖా వేడుకల్లో పాల్గొన్న మంత్రి మండిపల్లి

**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటి చిత్తూర్ మదనపల్లె బైపాస్ రోడ్ లో ఉండే రాజధాని కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ముస్లిం మైనారిటీ సోదరుని నిఖా వేడుకల్లో వారి పిలుపుమేరకు ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యవజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయనతోపాటు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన ఉచిత కళ్యాణ మండపం ప్రారంభం



**అన్నమయ్య సూర్య వాస్తవం:** నూతన ఉచిత కల్యాణ మండపం ప్రారంభోత్సవంలో శ్రీ సాయి విద్యాసంస్థల అధినేత కే.పి. వి.సుబ్బయ్య ఓబుళవారిపల్లి మండలం, గాదెల వెంకట రామాపురంలో కీ.శే. శ్రీ పల్లా పెద్ద సుబ్బారాయుడు జ్ఞాపకార్థం వారి సతీమణి పల్లా గిరిజా రాయుడు కుమారులు కిషోర్, కిరణ్, అనిల్ కుమారులు వారి ఊరిలో ఉచితంగా అందరికి కల్యాణమండపం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అధినేత సుబ్బయ్య హాజరై కీ.శే. సుబ్బారాయుడి విగ్రహ ఆవిష్కరణ సభ కి హాజరయ్యారు. గొప్ప మనస్సు ఉన్న వ్యక్తి పల్లా పెద్ద సుబ్బారాయుడు అని సుబ్బయ్య తెలియజేసారు. పెద్ద సుబ్బారాయుడు కుమారులు వారి తండ్రి ఆశయం కోసం చేస్తున్న కృషి చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమం పెద్ద సుబ్బారాయుడు కుటుంబసభ్యులు, ఊరి పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు చెడ్డపేరు చేస్తున్న నాయకులు??

**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మలనూ రు జయరాం పై నమ్మకంతో ఎన్నికల సమయంలో ఏమాత్రం పరిచయం లేకున్నా గూ మ్మనూరు జయరాం గెలిస్తే అందరికీ మంచి జరుగుతుద న్న. ఉద్దేశంతో కార్యకర్తలు ప్రజల. ఓటు. వేసి గెలిపించారు కానీ దీన్నే కొంతమంది మేము చెప్పి ఉంటేనే ఓట్లు వేశారని అటు గుమ్మును రు జయరాం కి. మాయమాటలు చెబుతూ పబ్బం గడుపుతున్నారు. పామిడి పట్టణంలో ఉన్నటువంటి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు.ఆసరాగా తీసుకొని మీ పనులు జరగాలంటే గుమ్మనూ రు జయరాం మా మాట తప్ప వేరే వారి మాట. వినరు మా మాట వింటే మీకు అన్ని పనులు జరుగుతాయని యదేచ్ఛంగా చెబుతూ వారి అవినీతి సామ్రాజ్యాన్ని కాపాడుకునేందుకే మాయమాటలు చెబుతున్నారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఒక నాయకుడు అవినీతి సొమ్మునే సామ్రాజ్యంగా ఏర్పాటు చేసుకొని 2.ఎకరాలు పట్టా తీసుకొని 20 ఎకరాలు బాగు చేసుకుంటున్న. వారు అవినీతిని అడ్డుకునే నాధుడే లేడు. దీనికి తోడు ఎవరైనా డాక్టర్లు. ప్రాణాలు. తీసిన మేము అధికారంలో ఉన్న మా దగ్గరికి రండి అని పంచాయతీలు చేస్తున్నారు..మీ పంచాయతీలు మేము చేస్తామని గ త పది రోజుల కిందట నిండు ప్రాణం బలి తీసుకుంటే ఒక డాక్టర్ కి పంచాయతీ చేసి సమస్య గుటు చప్పుడు కాకుండా చేతులు దులుపుకున్నారు ఇలాంటివారు ఎమ్మెల్యే గుమ్మను రు జయరాం కి చెడ్డపేరు తేవడమే గాక రాబోయే రోజుల్లో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కూడా ఇబ్బంది పెట్టడానికి ఎక్కడా వెనుకాడరు ఎందుకంటే వారు చేసే పని కుటుంబానికి వారి స్వార్ధానికి లాభం ఉంటే చాలు ఎవరు అనేది పక్కన పెడితే కేవలం ఆ నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా తన సామాజిక వర్గాన్ని. అడ్డం పెట్టుకొని.తను పనులు చేయించుకున్నాడు ఇలాంటివారు.ఎవరైనా తప్పులు చేస్తే నేను న్యాయం చేస్తానని చెబుతుండటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ఇప్పటికైనా నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మను రు జయరాం పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో మా చ్చలేని మీ కుటుంబానికి చెడ్డ పేరు తీసుకురావడం ఖాయమని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా ఇలాంటి పార్టీకి ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే వారిని దూరం పెట్టాలని కోరుతున్నారు

## అనాథ వృద్ధుడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులచే అంత్యక్రియలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రాముడు అనే వ్యక్తి మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,. అశోక్, కృపా అగ్నీ శరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.





# తవ్వాను అభినందించిన జగన్మోహన్ రెడ్డి

**ఖాజీపేట సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ రాష్ట్ర సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జీవితముపై రచించిన 'ఓ ధీరుడి పయనం': సమరం నుండి సంక్షేమం వైపు అనే పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పులివెందుల లో తమ స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వెంకటయ్య చేసిన కృషిని కొనియాడుతూ ప్రత్యేక అభినందనలు అందజేశారు. కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు రాజకీయ రంగంలో అంచలంచలుగా ఎదిగిన వైనాన్ని చాటి చెప్పిన వెంకటయ్యను ప్రశంసించారు. ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ప్రసంగిస్తూ దళిత కుటుంబంలో పుట్టిన వెంకటయ్య తెలుగులో డాక్టరేట్ పూర్తి చేసి సాహిత్యకారులకు, పరిశోధకులకు,విమర్శకులకు,కథా రచయితలకు గర్వకారణంగా నిలిచారన్నారు. అతను అనేక వ్యయ ప్రయాసలకోర్చి జగన్మోహన్ రెడ్డి గారిపై పుస్తకము రాయడం అభినందనీయమన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వెంకటయ్య రాయలసీమ కథా సాహిత్యం పై పరిశోధన చేసి అనేక నూతన అంశాలను వెలుగులోకి తెచ్చి రాయలసీమ కథా సాహిత్య చరిత్రను తిరగరాసారన్నారు. తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మాజి శాసనసభ్యులు పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీరమేష్ యాదవ్,రెడ్యం చంద్రశేఖర రెడ్డి, నేట్లపల్లి శివరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఔరా ఇంతకు సీఎం చంద్రబాబు లేక జగనా..



**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు టౌన్ గత నెల నాలుగున ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి అధికారంలో వచ్చింది. ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు అదే నెలలో ప్రమాణ స్వీకారం చేశారు.అయినా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇంకా వైసీపీ వాహనాలు ఉన్నాయి. రేషన్ వాహనాలపై ఇప్పటికీ మాజీ సీఎం జగన్ ఫోటోలన్నీ కొనసాగిస్తూ వాటితో రేషన్ పంపిణీ చేయడం చూసి ఔరా ఇంతకు సీఎం చంద్రబాబు లేక జగన్ అని ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటునారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టి 22 రోజులు అవుతున్న ఇంకా రేషన్ వాహనాలపై జగన్ ఫోటో తొలగించకుండా రేషన్ పంపిణీ చేస్తున్నారు. దీనిపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు..మాదిగ మందకృష్ణ.ఆదేశాల మేరకు మండల ఎంఆర్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో. ఆదివారం 30. వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎం.ఆర్పి.ఎస్ జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ 30 సంవత్సరాలు ఎంతోమంది నిరుపేదలకు ప్రజలకు చేసేంతవరకు గతంలో సంఘాలు ఎన్నో ఉద్యమాలు చేశారు ఎందుకంటే ఇప్పుడున్న సమాజంలో ఎంతోమందికి ఎమ్మార్పీఎస్ ద్వారా లబ్ధి చీకోడమే గాక ఎన్నో జీవితాలను వెలుగు నింపింది అన్నారు ఇప్పుడు మన రాష్ట్రంలో కేంద్రంలో ఆర్ పి ఎస్ ఎస్సీ వర్గీకరణకు ప్రయత్నాలు.జరుగుతున్నాయి. ఈరోజు మనమందరం కలిసికట్టుగా పనిచేస్తున్నామంటే మాదిగ మందకృష్ణ. ఫలితమేనన్నారు ఈ కార్యక్రమంలో లాలిప్ప. జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి. శివ వెంకటేష్. ఏం సి సుంకన్న తదితరులు పాల్గొన్నారు

## రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించిను మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె



**ఖాజీపేట సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు కలుషిత ఆహారం కారణంగా అశ్వస్థతకు గురై కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మైదుకూరు వైకాపా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామి రెడ్డి, ఆ పార్టీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తో కలిసి రిమ్స్ ఆసుపత్రి కి వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను ఇరువురు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం, మంచి నీరు సరిగ్గా ఉండటం లేదని, ట్యాంక్ లు శుభ్రం చేయరని, కోతులు మంచి నీటిని కలుషితం చేస్తుంటాయని తమరు జోక్యం చేసుకొని న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. కలుషిత నీరు, ఆహారం వల్లనే విద్యార్థినులు అశ్వస్థతకు గురయ్యారని వారి ఆరోగ్యం మెరుగు పడుతోందని ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి కి వైద్యులు వివరించారు. పాఠశాల లో విద్యార్థులకు మినరల్ వాటర్ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి కోరడం జరిగింది.



# నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకుంటా...

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం ప్రతినిధి:** పని లేకపోయినా మండల కార్యాలయాలకు వచ్చి అధికారులపై దురభాషాలాడుతూ పెత్తనం చేలాయించిన సంబేపల్లి ప్రజాప్రతి నిధులు నేడు ఎక్కడికెళ్లారు...వైసిపి ప్రభుత్వంలో గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి కి నోచుకోని మండలం సంబేపల్లి జిల్లాలో 90 శాతం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి సంబేపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించక పోయిన ఘనత గత పాలకులది, అధికారులది నాటి కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసులు పెట్టడం, అధికారుల పై పెత్తనం చేలాయించడం లాంటి సాంప్రదాయాలకు స్వస్తి పలుకుతాం.సంబేపల్లి మండల ప్రజల అభివృద్ధి...రాబోయే రోజుల్లో చేపట్ట వలసిన సంస్కరణల కొరకు ఏర్పాటు చేసిన సమావేశానికి రాని సంబేపల్లి మండలం నాయకులకు సిగ్గుందా.. దొంగగా నామినేషన్లు వేసి... ఇంకొకరి నామినేషన్ ప్రత్రాలనుచించి గెలిచిన ఎంపీటీసీ,జడ్పీటీసీలు నేడు ఏమయ్యారు... మండల, నియోజకవర్గం స్థాయిలో అభివృద్ధి జరగాలి అంటే ప్రతి నాయకులడు ఇటువంటి సమావేసాలకు రావాలి అధికారులతో సమాన్వయం అవ్వాలి, చర్చించాలి.ప్రభుత్వంతో సంభందం లేకుండా మనల్ని ఎంచుకున్న ప్రజల కోరకు ఇటువంటి సమావేశం లో పాల్గొంటే నమ్మి ఓటు వేసిన ప్రజల దగ్గర తగిన గౌరవం దక్కుతుందన్నారు. నా గెలుపు కోసం కోసం కృషి చేసిన సంబేపల్లి మండల ప్రజల ఋణం తీర్చుకుంటా.మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి...రాష్ట్ర రవాణా, క్రీడా,యువజన శాఖ మంత్రి అన్నారు.

# అధికారులు సమన్వయముతో పని చేయాలి

**-అక్రమ తవ్వకాలు, రవాణా జరుగకుండా పటిష్ట నిఘా**

**-జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమీక్ష**

**కడప సూర్య వాస్తవం:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానాన్ని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పిలుపునిచ్చారు. ఆదివారం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్లో జేసీ గణేష్ కుమార్ తో కలసి తన అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్ సి)సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ..నిల్వ కేంద్రాల్లో ఉన్న స్టాక్ యార్డ్ నుంచి ఇసుకను అందచే యాల్సి ఉంటుందన్నారు. ఎటువంటి ఆదాయం తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలు చేసి వినియోగదారులకు అందచేయా లనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. నూతన ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్ సి)ను ఏర్పాటు చేసిందని..ఇందులో చైర్మన్ గా కలెక్టర్ కాగా ఎస్పీ, జేసీ, ఆర్డీవోలు, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి, డీపీవో, డీటీసీ, తదితరులు సభ్యులుగా ఉండగా జిల్లా గనులు, భగర్భ వనరుల శాఖ డిడి మెంబర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 11 స్టాక్ యార్డులలో సిద్ధంగా ఉన్న ఇసుకను..ఆయా నిల్వ కేంద్రాల (స్టాక్ యార్డులు) నుండి కొండాపురం మండలంలోని కే. వెంకటాపురం, పి. అనంతపురం నుండి టన్నుకు రూ.340లు, కమలాపురం టన్నుకు రూ.341లు, , సిద్దవటం మండలంలోని జ్యోతి టన్నుకు రూ.340లు, బద్వేల్ టన్నుకు రూ.468 లు, పోరుమామిల్ల టన్నుకు రూ.587లు, పెండ్లిమర్రి మండలంలో పడగాలపల్లి, కొత్తూరు లలో.. టన్నుకు రూ.340లు, వి.ఎన్.పల్లి మండలంలోని ఎర్రబల్లి టన్నుకు రూ.340లు పులివెందుల టన్నుకు రూ.468లు, మైదుకూరు టన్నుకు రూ.400ల చొప్పున వినియోగదారులు రవాణా ఛార్జీల కింద చెల్లించాలన్నారు. ఈ రుసుం కూడా జిల్లా కలెక్టర్, జిల్లా గనులశాఖ అధికారి పేరిట సంయుక్తంగా తెరిచిన బ్యాంకు ఖాతా నంబర్ ఎస్.బి.ఐ 4313104219-2, IFSC SBIN0011122 (కలెక్టరేట్ ట్రెజరీ బ్రాంచ్) కు చెల్లించాలన్నారు. ఇసుక కావలసిన ప్రతి ఒక్కరూ తమ ఆధార్ నంబరు తో బుక్ చేసుకోవాలన్నారు. ప్రతి స్టాక్ పాయింట్ కు రెవిన్యూ, పోలీస్, భూగర్భ గనుల శాఖ అధికారులు ఇంఛార్జీలుగా వ్యవహరించాలన్నారు. వీరి ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటీలు పనిచేయాలన్నారు.



**మండల స్థాయి కమిటీలు ఏర్పాటు :** ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు మండల స్థాయిలో కమిటీలను జిల్లా కలెక్టర్ నియమించారు. ఇందులో తహశీల్దార్, ఎంపిడివో, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ ఏఈ, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ..లను నియమించామని..వీరి ఆధ్వర్యంలో రోజుకు 8 గంటల షిఫ్ట్ విధానంలో 24 గంటలు సూపర్ వైజర్లు స్టాక్ పాయింట్ల వద్ద విధులను నిర్వహించాలన్నారు.

**జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటులి :** ఇసుక పంపిణీ ను పారదర్శకంగా , నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెం.08562 -246344.ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులకు ఏమైనా అసౌకర్యం కలిగితే కంట్రోల్ రూమ్ నెంబరుకు ఫోన్ చేయవచ్చునన్నారు. నిర్దేశించిన నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ సందీప్ రెడ్డి, అదనపు ఎస్పీ సుధాకర్, ఏఎస్పీ వెంకటరమణ, డిఆర్వో గంగాధర్ గౌడ్, గనులు భూగర్భ శాఖ ఇంఛార్జి డిడి రవి ప్రసాద్, డిటిసి మీరా ప్రసాద్, హౌసింగ్ పిడీ కృష్ణయ్య, జడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ని కలిసిన వైసిపి నాయకులు



**గుంతకల్లు ప్రతినిధి సూర్యవాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మాజీ.శాసనసభ్యులు వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వగా కలిశారు అనంతరం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.కార్యకర్తలు ఎవరు అధైర్య పడకండి మీ కుటుంబాలకు. అండగా నా కుటుంబంతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు.ఏదైనా సమస్య వస్తే అధైర్య పడకండి అని మీరు ఎవ్వరు.కూడా గొడవలకు పోకుండా ఉండాలి.కొంతమంది కావాలని మనల్ని రెచ్చగొట్టి కేసులు పెట్టే పనిలో ఉన్నారు అవన్నీ పక్కనపెట్టి ప్రశాంతంగా ఉండండి పార్టీ కోసం పని చేయండి మరలా మనకి మంచి రోజులు రావటం ఖాయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామచంద్ర గొర్ల సుంకన్న వినోద్ రమణ తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడ్డ వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మైదుకూరు సూర్య వాస్తవం:** టీడీపీ వర్గీయుల హత్యాయత్నం ఘటనలో తీవ్రంగా గాయపడి కడప రిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వేంపల్లి అజయ్ కుమార్ రెడ్డి ని ఆదివారం మైదుకూరు నియోజకవర్గం వైకాపా మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘు రామిరెడ్డి, ఆ పార్టీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తో కలిసి పరామర్శించారు. భాదితుడు అజయ్ కుమార్ రెడ్డి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ముఖ్య మంత్రి సొంత జిల్లా, నియోజకవర్గం లో ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం దురదృష్ట కరమని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం అధికార పార్టీ వారికి తగదని హెచరిస్తూఅజయ్ కుమార్ రెడ్డి ధైర్యం చెప్పారు. పార్టీ, తాము అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పి ఓదార్చారు. ఇటువంటి హింసాత్మక ఘటనల కు పాల్పడటం తగదని హెచ్చరించారు.

## ముస్లింల అభివృద్ధి కోసం ఎంపీజే పని చేయాలి




**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** ఆదివారం రాజంపేటలో జరిగిన(యం పి జె ) సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను ముస్లిం పేదలకు అందే విధముగా ఎంపీజే నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు. ఉర్దూ స్కూల్ లను మరియు మైనార్టీ హాస్టల్ ల పనితీరును పరిశీలించి లోటు పాటు ఉంటే విద్యార్థులకు ఇబ్బందులు ఉంటే ప్రభుత్వ అధికారుల దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి పరిష్కరించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు ఎస్ ముజఫర్ అహ్మద్,యస్ జి . ఈ నాయ తుల్లా,యస్ యం డి కరీం, షేక్ మహబూబ్ బాషా, మిల్లర్ కరీం, అంజాత్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ:- రాజంపేట నియోజకవర్గం అధ్యక్షులుగా పి. మోసిన్ ఖాన్, ఉపాధ్యక్షులుగా: సయ్యద్ నిహాల్, ప్రధాన కార్యదర్శిగా: షేక్ అబ్దుల్ రహిమాన్, సహాయ కార్యదర్శిగా: అబ్దు రా రెహమాన్, కోశాధికారిగా షేక్ అలీ మరియు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అనంతపురంలో రైల్వే స్టేషన్ కమిటీ బోర్డ్ సమావేశం



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** అనంతపురం రైల్వే స్టేషన్ కమిటీ బోర్డ్ మీటింగ్ జరిగినట్లు కమిటీ మెంబర్ రాము తెలిపారు. బెంగళూరు నుంచి హైదరాబాద్ మరొక వందేభారత్ రైలు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. అలాగే లిఫ్ట్ ఎక్స్లేటర్స్, సీసీ కెమెరాల పనితీరు, పాల క్యాంటీన్, వెయిటింగ్ రూమ్లో సౌకర్యాలు, తదితర అంశాల గురించి స్టేషన్ కమిటీ బోర్డ్ మీటింగ్లో సభ్యులు చర్చించారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడిన అక్షరయోధులు రామోజీరావు

**- లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు**

**గుంటూరు ప్రతినిధి జులై 7 (సూర్య వాస్తవం)** ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య వైఫల్యాలపై నిరంతరం యుద్ధం చేసి ప్రజావిజయానికి కృషి చేసిన అక్షరయోధులు రామోజీరావు అని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. అనంతరం ఈనెల 7 న గుంటూరులో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జన చైతన్య వేదిక మరియు ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో అక్షరయోధులు రామోజీరావు సంస్మరణ సభ జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు రామోజీరావు అని,కృష్ణాజిల్లాలోని పెదపారుపూడిలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా స్వయంకృషితో అత్యున్నత స్థాయికి ఎదగడం గర్వకారణ మన్నారు. నేటి యువత రామోజీరావు నిబద్ధత,దృఢ సంకల్పం,క్రమశిక్షణ లను అలవర్చు కోవాలని కోరారు.సమాజ రుగ్మతులపై నిరంతరం పోరాడిన సామాజిక విప్లవకారుడు రామోజీరావు అని తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు,డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ప్రసంగిస్తూ రామోజీ ఈనాడు,ఈటీవీల మీడియాల ద్వారా తెలుగు భాష ఉద్యమానికి ఎనలేని కృషి చేశారన్నారు.తెలుగు భాష మృతభాషగా మారుతున్న సమయంలో తెలుగు భాష వికాశానికి సర్వశక్తులు వినియోగించారన్నారు.కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ యన్.తులసిరెడ్డి ప్రసంగిస్తూ రామోజీ నిరంతర శ్రమజీవి అని,స్వాప్నికుడని, ధన్యజీవి అని కొనియాడారు.పాడుతా తీయగా కార్యక్రమాల ద్వారా వందలాది గాయకులను ప్రోత్సహించినారన్నారు.సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రామోజీ కుటుంబం 120 కోట్ల రూపాయల విరాళాలను అందించి ఆపద సమయాలలో ప్రజలను ఆదుకున్నారని గుర్తు చేశారు.25 వేల మందికి ప్రత్యక్షంగా మరో 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించిన రామోజీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. అన్నదాత పత్రిక ద్వారా రైతాంగానికి ఆధునిక పద్ధతులను నేర్పుతున్నారని,ప్రతిఘటన,మయూరి లాంటి సందేశాత్మకమైన చిత్రాలను అందించారన్నారు.మార్గదర్శి చిట్ ఫండ్స్ పై 2006 నుండి రాజకీయ పెద్దలు విష ప్రచారం చేసినా వాటన్నిటిని ఎదుర్కొన్న ధీశాలి రామోజీరావు అని తెలిపారు.1990 దశాబ్దంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమానికి,సారా వ్యతిరేక ఉద్యమానికి ఊతమిచ్చిన సామాజిక స్పృహ గల మహా మనిషి రామోజీ అని కొనియాడారు.శాసనమండలి సభ్యులు కే.ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ రామోజీ తన తుది శ్వాస విడిచేవరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి కృషి చేశారని గుర్తు చేశారు.ఈటీవీ యువ కార్యక్రమాలతో యువత నైపుణ్యాలను పెంపొందించడానికి,మార్గదర్శి కార్యక్రమం ద్వారా ప్రపంచంలోని మహనీయులను పరిచయం చేయడం అభినందనీయమన్నారు. ఈనాడు సంపాదకులు ఎం.నాగేశ్వరరావు ప్రసంగిస్తూ గత 35 సంవత్సరాలుగా రామోజీరావు తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. క్రమశిక్షణతో కూడిన రామోజీ జీవితం అందరికీ ఆదర్శంగా నిలిచిందని మనిషి ఎదుగుదలకు క్రమశిక్షణ, నిబద్ధత,ధైర్య సాహసాలు ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ కార్యదర్శి పి.రామచంద్రరాజు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి.కృష్ణయ్య, బిజెపి రాష్ట్ర మీడియా ఇన్ఛార్జి పాతూరి నాగభూషణం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు వై.వెంకటేశ్వరరావు, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది పి.రవితేజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రామోజీరావు జీవిత విశేషాలను ప్రతిబింబించే ఫోటో ఎగ్జిబిషన్ సభికులను ఆకట్టుకుంది.కార్యక్రమం ప్రారంభంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.రంగం రాజేష్ బృందం రామోజీరావు ప్రాముఖ్యతను వివరించే గేయాలను ఆలపించి సభికులను ఆలోచింపజేశారు.



# నిను మరువలేము రాజన్న...

**సూర్య వాస్తవం ప్రతినిధి:–** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను, ఎన్నో ఆటుపోట్లను అధిరోహించి తనదైన శైలిలో రాజకీయ ఎత్తుగడలు వేసి ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టే విధంగా రాజకీయాలను శాసించిన రాజకీయ దురందురుడు ఆయన మరణించి 15 సంవత్సరాలు గడచినప్పటికీ ఆయన కోట్లాది గుండెల్లో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో నేటికీ అజరామ్యుడే

ఆయన కాంగ్రెస్ పార్టీలో ప్రతిపక్ష నేతగా 1999 ఉన్న కాలంలో ఒక వ్యూహరచన గావించి నిత్యం ప్రజలలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ 1460 కిలోమీటర్లు ఆయన పాదయాత్ర చేసి ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించిన మహానేత, ఆయన రాజకీయ ప్రస్థానంలో చూడని ఆటుపోట్లు, ఎత్తు పళ్ళాలు లేవు, ఆయనను నమ్ముకున్న వారికి ఒక అభయ హస్తంగా ఉండి వారికి వెన్నుదన్నుల నిలిచాడు, ఆయనను నమ్ముకున్న వారికి ఆయన హయాంలో అనేక పదవులు ఇచ్చి రాజకీయాలకే వన్నెతెచ్చిన మహా గొప్ప మానవతావాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, గాంధీ కుటుంబానికి వీర విధేయుడుగా ఉంటూనే ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత పలు సంక్షేమ పథకాలకు కూడా దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ పేర్లనే పెట్టడం జరిగింది, ప్రతి పనిలోనూ, ప్రతి పథకంలోని గాంధీ అన్న మాట లేకపోతే ఆయనకు గడిచేది కాదనేది అక్షర సత్యం అలాంటి మహానుభావుడు మరణించినప్పటికీ కూడా ఆయన ప్రవేశపెట్టిన పథకాలతో కోట్లాదిమంది ప్రజలలో ఆయన జీవించి ఉన్నారన్నడం నిత్య సత్యం, నేటికీ తెలుగు రెండు రాష్ట్రాలలో ఆయన పేరు తలవని నాయకుడు ఉండరు, ప్రజలు ఉండరు అనేది వాస్తవం, ఆయన హయాంలో ఎందరికో రాజకీయంగా అవకాశం కల్పించి వారందరినీ ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలిచేందుకు ఆయన ఎంతో దోహదపడ్డారు, వారు నేడు అత్యంత పదవులలో ఉండడం గమనార్హం, ఆయన అప్పటి రాజకీయాలలో తనదైన ముద్ర వేసి, తన పాలనలో ప్రజలకు రామరాజ్యాన్ని అందించడం జరిగింది,

ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పెద్ద జబ్బులు వస్తే ప్రైవేట్ ఆసుపత్రులకు పోలేక ఇబ్బంది పడే పేద ప్రజలను గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ అనే సంజీవి ద్వారా ఎంతోమంది పేద ప్రజలకు గుండె ఆపరేషన్లు, కిడ్నీ ఆపరేషన్లు, వంటి ఎన్నో జబ్బులకు ఆయన ఉచితంగా ఆపరేషన్లు చేయించడమే కాకుండా, వారి మందుల ఖర్చులకు, ఇంటి ఖర్చులకు కూడా డబ్బులు ఇవ్వడం జరిగింది, అంతేకాకుండా గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడకుండా వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా, పోషకాహారం ఇప్పించడమే కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా కాన్పులు నిర్వహించి తల్లి బిడ్డను 104 ద్వారా క్షేమంగా ఇంటికి పంపించే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది, అంతేకాకుండా ప్రమాదవశాత్తు ఎవరికైనా ఏదైనా ప్రమాదాలు సంభవించినప్పుడు 108 వాహనానికి ఫోన్ చేస్తే పది నిమిషాలలో ప్రమాదం జరిగిన చోటికి వచ్చి ప్రమాద బాధితులను ఆసుపత్రికి తీసుకు వెళ్లే విధంగా 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది, తన సుదీర్ఘ 1460 కిలోమీటర్ల పాదయాత్రలో ఆయన ప్రతి గ్రామం సందర్శించి అక్కడ ఉన్న చేతి వృత్తి కార్మికులను, రైతు కూలీలను, రైతుల రైతులను, విద్యార్థులను ఆయన పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, డ్వాక్రా మహిళలకు 0 వడ్డీ రుణాలు వంటి ఎన్నో పథకాలు ఆయన తీసుకురావడం జరిగింది, అందుకే ఆయన రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఒక మహానుభావుడులా కనిపించడం జరిగింది, విశ్వాసానికి, విధేయతకు మారు పేరు వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు, ఎన్నో ఆటుపోటు, మరెందరో వెన్నుపోటు దారులు ఎదురైనప్పటికీ ఆయన వెన్ను చూపని, వెను తిరగని మహానేత,

ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, కాంగ్రెస్ పార్టీలో నిత్యఅసమ్మతి వాదిగా పేరు పడ్డారు, అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది నాయకులు రాజశేఖర్ రెడ్డి ఎదుగుదలను ఓర్వలేక ఆయనను ఎదుర్కోలేక, వెన్నుపోటు రాజకీయాలకు తెర తీయడం జరిగింది, అయినప్పటికీ ఆయన మొక్కవోని ధైర్యంతో ఎదురొచ్చిన ప్రతి సమస్యను, ప్రతి సవాలను ఎదుర్కోవడం జరిగింది, అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో ఆయనకు సఖ్యత

**-నాయకుడు అన్న పదానికి వన్నెతెచ్చిన నేత**

**- ఆయన పాలనలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా**

**- మరణించి 15 సంవత్సరాలైనా కోట్లాది గుండెల్లో కొలువైన నేత**

**- ఏ గుండెను తట్టిన రాజన్న రామ రాజ్యమే గుర్తుకొస్తాయి**

**- భవిష్యత్ తరాలకు ఆయన ఓ రాజకీయ దిక్సూచి**

**- ఆయన చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడడం**

**- తండ్రి కోరిక నెరవేర్చే దిశగా వైయస్ కుమార్తె షర్మిల అడుగులు**

**దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సూర్య వాస్తవం అందిస్తున్న ప్రత్యేక కథనం)**




కుదరకపోవడంతో వారు ఆయనను అణచివేతకు గురిచేశారు, అయినా ఆయన వారి నీ లెక్క చేయకుండా తనదైన శైలిలో రాజకీయాలు చేసుకుంటూ వెళ్లారు, దేశ రాజధాని ఢిల్లీ రాజకీయాల లో సైతం ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉండేది, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రత్యేక స్థానం కల్పించడమే కాకుండా ఎస్సీ సబ్ ప్లాన్, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోరిన ఏకైక నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఆయన జన్మదినం నేడు రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు ఎంతో శుభదినం, ఎందుకంటే రాజన్న లేడు అన్న చేదు నిజం ఉన్నప్పటికీ, ఆయన సంక్షేమ పథకాలలో ఆయన జీవించే ఉన్నాడు అన్నది అక్షర సత్యం, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఒక చిరకాల కోరిక ఉండేది, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీ ని చూడాలన్నదే కోరిక, ఇదే విషయాన్ని శాసనసభ సాక్షిగా అనేకసార్లు ప్రస్తావించారు, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరిక తీరకుండానే ఆయన అకాల మరణం చెందారు, అయితే ఆయన వారసురాలుగా వైఎస్ షర్మిల ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా( ఏపీపీసీసీ) బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఆశయం మరి చివరి కోరిక తీర్చే క్రమంలో కృషి చేయడం జరుగుతుంది, రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ పునర్జీవం పోసుకొని పూర్వ వైభవం సంతరించుకోవడానికి ఆమె కష్టపడడం జరుగుతొంది, ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం లోకి రావడానికి ఆమె చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని ప్రజలు కోరుకుంటున్నారు,

... దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రస్థానంలో

1949 జులై 8 వ తేదీన కడప జిల్లా జమ్మలమడుగు లోని సి ఎస్ ఐ క్యాంప్ బెల్ మిషన్ ఆసుపత్రిలో యడుగురి సందింటి రాజశేఖర్ రెడ్డి జన్మించారు

ఆయన తల్లిదండ్రులు:– తండ్రి వైయస్ రాజా రెడ్డి, తల్లి విజయమ్మ

భార్య విజయలక్ష్మి, కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి(మాజీ ముఖ్యమంత్రి)

కుమార్తె వైయస్ షర్మిల( ఏపీ పీసీసీ ) అధ్యక్షురాలు

విద్యాభ్యాసం:–........ తండ్రి రాజారెడ్డి కర్ణాటక బళ్లారిలో కాంట్రాక్టర్ ఉండడం వల్ల ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం బళ్లారిలోని సెయింట్ జోన్స్ పాఠశాలలో కొనసాగింది, అటు పిమ్మట విజయవాడ లయోలా కాలేజీలో సెకండరీ విద్యాభ్యాసం కొనసాగగా 1972లో గుల్బర్గా విశ్వవిద్యాలయం నుండి వైద్య విద్యలో పట్టా పుచ్చుకున్నారు, అలాగే గుల్బర్గాలోని మహాదేవప్ప రాంపూరే వైద్య కళాశాలలో వైద్య వృత్తిని అభ్యసిస్తుండగానే కళాశాల నుండి విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా వ్యవహరించారు, అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల( ఎస్ వి ఆర్ ఆర్) తిరుపతి నుండి హౌస్ సర్జన్ పట్టా పొందారు

.....విద్యార్థి దశ నుండి రాజకీయాల వైపు ఆకర్షితులైన ఆయన (ఎస్వీఆర్ఆర్) కళాశాలలో పనిచేస్తుండగానే అక్కడ హౌస్ సర్జన్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికకు అవడం జరిగింది

కొద్ది రోజుల పాటు జమ్మలమడుగు లోని సిఎస్ఐ క్యాంప్ బెల్ ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేయడం జరిగింది,

1973లో పులివెందుల లో తన తండ్రి వైయస్ రాజారెడ్డి పేరిట కట్టిన 70 పడకల ఆస్పత్రిలో ఆయన వైద్యులుగా పనిచేశారు...

ఆయన రాజకీయ ప్రస్థానం:–........ 1978లో జనతా పార్టీ ప్రభంజనాన్ని తట్టుకొని ఆయన మొట్టమొదటిసారి పులివెందుల నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది, ఆయన పోటీ చేసిన ఆరుసార్లు ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు కడప ఎంపీగా ఎన్నికలలో గెలుపొందడం జరిగింది,

అప్పట్లోనే 1980– 83 లో ఆయన గ్రామీణ అభివృద్ధి, వైద్యశాఖ, విద్యాశాఖ, మొదలైన కీలక మైన మంత్రి పదవులు నిర్వహించారు,

కాకుండా 1983 నుండి– 1985– 1998 నుండి 2000 సంవత్సరం వరకు ఆయన రెండు పర్యాయాలు పిసిసి అధ్యక్షులుగా కొనసాగారు, అలాగే 1999 నుండి 2004 వరకు 11వ శాసనసభలో ప్రతిపక్ష నేతగా ఆయన వ్యవహరించడం జరిగింది,

పాదయాత్ర:.........2003 మండు వేసవిలో ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో ఆయన తన పాదయాత్ర చేపట్టి(1467 )ఒక వెయ్యి నాలుగు వందల అరవై ఏడు కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్ర వల్లే రైతు రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయంబర్స్మెంట్ వంటి పథకాలు పుట్టడం జరిగింది.. దీంతో 2004 లో పులివెందుల నుండి ఆయన 40,000 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది, అలాగే అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు సాధించి ఆయన ముఖ్యమంత్రి పీఠం అధిరోహించడం జరిగింది, అలాగే ఆయన 2009 సంవత్సరంలో రెండవసారి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న సమయంలో 2009 సెప్టెంబర్ రెండవ తేదీన చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి హెలికాప్టర్లో బయలుదేరి వెళ్ళగా వాతావరణం సహకరించకపోవడంతో వెలుగోడు సమీపంలోని (అటవీ ప్రాంతంలో) పావురాల గుట్ట వద్ద ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ పేలిపోవడంతో ఆయన దుర్మరణం చెందారు.. వైయస్ రాజశేఖర్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీలో ప్రారంభించి సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఆయన తుది శ్వాస కాంగ్రెస్ లోనే వీడడం జరిగింది.

.. ఆయన మరణం నేటికీ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు, ఎందుకంటే ఆయన అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకుని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా వారి గుండెల్లో సుస్థిర్ణ స్థానం సంపాదించుకున్న మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి..... ఈయన రాజకీయ ప్రస్థానం ఎందరికో ఆదర్శం...








## పదవి విరమణ పొందిన ఉద్యోగుల సేవలు ఆదర్శనీయం



నార్పల సూర్య వాస్తవం: నార్పల బాలుర వసతి గృహంలో చదివిన పూర్వ విద్యార్థులైన నేడు పదవి విరమణ పొందిన ఉద్యోగుల సేవలు ఆదర్శనీయమని నార్పల బాలుర వసతి గృహం పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు కొనియాడారు.నార్పలలోని తతయ్య స్వామి దేవాలయం ఆవరణంలో ఆదివారం నార్పల వసతి గృహంలో చదివి వివిధ శాఖలలోఉద్యోగులుగా పనిచేసి పదవి విరమణ పొందిన సుంకులయ్య ,సుంకన్న, నాగరాజు, ఇస్మాయిల్ లకు బాలుర వసతి గృహంలో చదివిన కురువయ్య విద్యార్థుల సంఘం నాయకులు ఘన సత్కారం నిర్వహించారు.వారితోపాటు సహధర్మచారిణులకు కూడా శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిపేదరికంలో పుట్టి చదువు అనే ఆయుధంతో ఉన్నతంగా చదువుకొని వివిధ విభాగాల్లో ఉద్యోగాన్ని సాధించి తాము చదువుకున్న చదువుతో సంస్కారవంతంగా జీవనం జరుపుతున్న వసతి గృహము తల్లిగా ఆదరించిందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ఈ బాలురు వసతి గృహంలో చదివినటువంటి పేద విద్యార్థులకు ఎవరైనా ఉంటే వారిని వారి కుటుంబంలో చదువుకున్న వారికి కోసం సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలుర వసతి గృహం సంఘం నాయకులు శివయ్య ,సంజప్ప లక్ష్మయ్య, సూర్యనారాయణ, బొమ్మలాటపల్లి వెంకట్రాముడు, గద్దం నాగే పల్లి పెద్దన్న, లక్ష్మయ్య స్వామి,వేణు,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి 20 వేల రూపాయలు విరాళం

**లేపాక్షి (సూర్య వాస్తవం)**శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు లేపాక్షి గ్రామ సమీపంలో కురుబ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ అభివృద్ధికి ఆదివారం 20 వేల రూపాయల విరాళం అందించిన మాజీ సర్పంచ్, లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ ఈ జయప్ప. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల విన్నపం మేరకు ఆలయ అభివృద్ధికి తక్షణం తన సహాయం కింద 20 వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందించారు.

## కొండపేటలో ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి

### కమలాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డికి ఘన స్వాగతం



**చెన్నూరు, సూర్య వాస్తవం:** చెన్నూరు మండలం కొండపేట గ్రామాన్ని సందర్శించిన కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి. కమలాపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి. పుత్త నరసింహారెడ్డికి కొండపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణారెడ్డి. సుధాకర్ రెడ్డి. జింక సుబ్బరాయుడు( జెడ్ ఎస్ ఆర్) సునీల్( ఆర్ ఎన్ ఆర్) మాజీ సర్పంచ్ మన్యం మోహన్ రెడ్డి. పెంచల్ రెడ్డి.భాష. సాదక్. పాల కృష్ణారెడ్డి పలువురు బాణాసంచా పేలుస్తూ ఇరువురికి ఘన స్వాగతం పలికారు . గ్రామంలో తెలుగుదేశం పార్టీకి పనిచేసిన వారందరినీ నాయకులు కార్యకర్తలను కలుసుకొని పేరుపేరునా పలకరించారు. కొండపేట గ్రామంలో ఎం చంద్ర ఓబుల్ రెడ్డి వికలాంగుడు ఇంటిని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సందర్శించి పక్షవాతవ వ్యాధితో బాధపడుతున్న చంద్రబాబు రెడ్డి భార్య ఎం మల్లేశ్వరిని పరామర్శించారు. పార్టీ కోసం పనిచేసిన నాయకుల ఇండ్లకు వెళ్లి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుత్త తనీయులు మాట్లాడుతూ కొండపేట గ్రామానికి చెందిన ప్రజలందరికీ ముఖ్యంగా నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి పనిచేస్తామని వారు భరోసా ఇచ్చారు. ఇరువురు వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్. గాజులపల్లి రామకోటి రెడ్డి. మాజీ డిసిఎంఎస్ చైర్మన్. పెడబల్లె ప్రతాప్ రెడ్డి. చెన్నూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్టి పాటీ రాణా ప్రతాప్ రెడ్డి. తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి. చెన్నూరు మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంది రెడ్డి శివారెడ్డి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మల్ల మల్లికార్జున్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు. ఆవుల పవన్ కుమార్ రెడ్డి మణికంఠ వేల్పుల సుబ్రహ్మణ్యం అల్లాడు రాజశేఖర్ రెడ్డి చెన్నూరు మండలానికి చెందిన నాయకులు కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

## ప్రశాంతంగా హిందూపురం ప్రెస్ క్లబ్ ఎన్నికలు

### -5 ఓట్ల ఆధిక్యంతో అధ్యక్షులుగా రామాంజి ఎంపిక



**హిందూపురం టౌన్ జులై 7(సూర్య వాస్తవం)** హిందూపురం ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా రామాంజి, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ ఎంపిక అయ్యారు. నూతన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష పదవికి ఇద్దరు, ప్రధాన కార్యదర్శి పదవికి ముగ్గురు పోటీ పడడంతో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు సీనియర్ పాత్రికేయులు రాంప్రసాద్, పూల శ్రీనివాసులు, జాకబ్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా, పూర్వ అధ్యక్షులు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డిలు సహకారం అందించారు. హిందూపురం ప్రెస్ క్లబ్ కు మొత్తం 62 మంది సభ్యులు ఉన్నారు. అయితే వివిధ కారణాలతో 5 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. 57 మంది వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఎన్నికలు ముగిసిన అనంతరం సీనియర్ పాత్రికేయుల సమక్షంలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో అధ్యక్ష పదవికి రామాంజి 30, ప్రకాష్ కు 25, 2 చెల్లని ఓట్లు నమోదు కావడం జరిగింది. దీంతో 5 ఓట్ల ఆధిక్యంతో రామాంజి విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా పోటీలో ఉన్న ముగ్గురిలో ఒక్క ఓటు ఆదిక్యంతో ప్రశాంత్ విజయం సాధించారు. కోశాధికారి పదవికి ఫణి భూషన్ ఒక్కరే బరిలో ఉండడంతో ఏకగ్రీవం చేస్తూ ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన సీనియర్ పాత్రికేయులు ప్రకటించారు. ఎంపికైన నూతన కమిటీకి పాత్రికేయులు అభినందనలు . ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో కలియతిరిగిన జిల్లా కలెక్టర్

**కడప సూర్య వాస్తవం ప్రతినిధి:** ఆదివారం కడప కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ కార్యాలయాలతో పాటు వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ విజిట్ చేశారు. వైఎస్సార్ జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ఏఏ శాఖలు ఎక్కడున్నాయో తెలుసుకునేందుకు జెసి గణేష్ కుమార్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్ లతో కలిసి కలెక్టరేట్ లో ఓసారి అలా కలియ తిరిగారు.





## ప్రజా అవసరాలకు ఇసుకను అందుబాటులో ఉంచాలి

### కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్

**సిద్దవటం సూర్య వాస్తవం:** ప్రజా అవసరాలకు ఇసుకను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ తహసీల్దార్ మురషావలి, మండల అధికారులకు సూచించారు. సిద్దవటం మండలంలోని జ్యోతి ఇసుక రీచును ఆదివారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇసుక రీచ్ వద్ద రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక రీచ్ వద్ద 24 గంటలు సిబ్బంది విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జ్యోతి అంగన్వాడీ కేంద్రం వద్ద నీరు నిలుస్తున్నాయని స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా 10 రోజుల్లోగా నీరు నిల్వ లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తహసీల్దార్, ఎంపిడిఓ లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న, ఏపీఎం వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ ఆల్విన్ లారీ ఢీ : ఒకరి మృతి







- ఆల్విన్ డ్రైవర్ సాయి మృతి
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**దువ్వూరు, సూర్య వాస్తవం :** కడప కర్నూలు జాతీయ రహదారి లో కంటైనర్ లారీ, ఆల్విన్ లారీ ఢీ కొని ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా అందులో ఒకరు ప్రొద్దుటూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసుల వివరాలు ప్రకారం ఆదివారం ఉదయం మండల కేంద్రమైన దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమీపంలోని జాతీయ రహదారిలో హైదరాబాదు నుండి కడప వైపు వెళుతున్న కంటైనర్ లారీ, ని ఓవర్ టాక్ చేయబోయి ఆల్విన్ లారీ ఢీ కొనడంతో అందులో ముగ్గురికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు వెంటనే వీరిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డ్రైవర్ సాయి (42) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు విశాల్, కుందాల్, అనే ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వీరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులుతెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో చెట్లు నరికివేత

- బార్ వాకర్స్ ఎంతో శ్రమతో చెట్ల సంరక్షణకు కృషి
- నిర్లక్షణంగా చెట్లను నరికిన గుర్తు తెలియని వ్యక్తులు

**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** పర్యావరణ పరిరక్షణ సభ్యులు చెట్లు కొట్టవద్దని ఆందోళనలు చేస్తున్నా.. చెట్లు నరకడం ఆగడం లేదు.పర్యావరణ పరిరక్షణకు ఓవైపు గ్రీన్ చాలెంజ్, గ్రీన్ ఆర్మీల పేరిట పోటీపడి మొక్కలు నాటుతుంటే, మరోవైపు పెద్ద పెద్ద చెట్లను సైతం కూకటి వేళ్లతో నరికివేస్తున్నారు... అసలు వివరాల్లోకి వెళితే....అనంతపురం నగరంలోని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో కొందరు బార్ వాకర్స్ అత్యంత ఇష్టంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేస్తున్నారు. ఎండాకాలంలో చెట్లు పెరిగేందుకు ప్రతిరోజు వారి ఇంటి దగ్గర నుంచి నీళ్లు తీసుకొచ్చి మరి మొక్కలకు నీరు పోసి ఎంతో శ్రమతో చెట్లు ఎదిగేలా వాటీని సంరక్షించారు. అయితే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిర్లక్షణంగా చెట్లను, చెట్టుకొమ్మలను నరికి వేశారు. వాకర్స్ (బార్ ) ఎంతో శ్రమించి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పెంచి పెద్దవిచేస్తే బాధ్యతారాహిత్యంగా ఇలా నరికివేయటం తీవ్ర ఆవేదనను కలిగించిందని గ్రౌండ్ లోని వాకర్లు,పర్యావరణ హితులు ఆవేదన వ్యక్తం చేశారు.చెట్టును నరికివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాకార్స్ కోరుతున్నారు.









## ఎమ్మెల్యే కు చెడ్డపేరు తెస్తున్న నాయకులు

### - కార్యకర్తలు మోసం చేస్తున్న నాయకుడు

**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్ములనూ రు జయరాం పై నమ్మకంతో ఎన్నికల సమయంలో ఏమాత్రం పరిచయం లేకున్నా గూ మ్మనూరు జయరాం గెలిస్తే అందరికీ మంచి జరుగుతుద న్న. ఉద్దేశంతో కార్యకర్తలు ప్రజల. ఓటు. వేసి గెలిపించారు కానీ దీన్నే కొంతమంది మేము చెప్పి ఉంటేనే ఓట్లు వేశారని అటు గుమ్మను రు జయరాం కి. మాయమాటలు చెబుతూ పబ్బం గడుపుతున్నారు. పామిడి పట్టణంలో ఉన్నటువంటి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు.ఆసరాగా తీసుకొని మీ పనులు జరగాలంటే గుమ్మనూ రు జయరాం మా మాట తప్ప వేరే వారి మాట. వినరు మా మాట వింటే మీకు అన్ని పనులు జరుగుతాయని యదేచ్ఛంగా చెబుతూ వారి అవినీతి సామ్రాజ్యాన్ని కాపాడుకునేందుకే మాయమాటలు చెబుతున్నారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.వివరాల్లోకి వెళితే పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఒక నాయకుడు అవినీతి సొమ్మునే సామ్రాజ్యంగా ఏర్పాటు చేసుకొని 2.ఎకరాలు పట్టా తీసుకొని 20 ఎకరాలు బాగు చేసుకుంటున్న. వారు అవినీతిని అడ్డుకునే నాధుడే లేడు. దీనికి తోడు ఎవరైనా డాక్టర్లు. ప్రాణాలు. తీసిన మేము అధికారంలో ఉన్న మా దగ్గరికి రండి అని పంచాయతీలు చేస్తున్నారు..మీ పంచాయతీలు మేము చేస్తామని గ త పది రోజుల కిందట నిండు ప్రాణం బలి తీసుకుంటే ఒక డాక్టర్ కి పంచాయతీ చేసి సమస్య గుటు చప్పుడు కాకుండా చేతులు దులుపుకున్నారు ఇలాంటివారు ఎమ్మెల్యే గుమ్మను రు జయరాం కి చెడ్డపేరు తేవడమే గాక రాబోయే రోజుల్లో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కూడా ఇబ్బంది పెట్టడానికి ఎక్కడా వెనుకాడరు ఎందుకంటే వారు చేసే పని కుటుంబానికి వారి స్వార్థానికి లాభం ఉంటే చాలు ఎవరు అనేది పక్కన పెడితే కేవలం ఆ నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా తన సామాజిక వర్గాన్ని. అడ్డం పెట్టుకొని.తను పనులు చేయించుకున్నాడు ఇలాంటివారు.ఎవరైనా తప్పులు చేస్తే నేను న్యాయం చేస్తానని చెబుతుండటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ఇప్పటికైనా నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మను రు జయరాం పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో మా చ్చలేని మీ కుటుంబానికి చెడ్డ పేరు తీసుకురావడం ఖాయమని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనా ఇలాంటి పార్టీకి ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే వారిని దూరం పెట్టాలని కోరుతున్నారు.

## చలో రాజమండ్రి కార్యక్రమానికి బయలుదేరిన జిల్లా బి.జె.పి పార్టీ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి



**ఖాజీపేట సూర్య వాస్తవం:** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రాజమండ్రి ఎంపీ మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాగంగా ఆదివారం రోజున చలో రాజమండ్రి కార్యక్రమానికి. కడప జిల్లా నుంచి. బి.జె.పి మండల నాయకులు. ఆ పై స్థాయి జిల్లా నాయకులు. బయలుదేయడం జరిగినది. అందులో భాగంగా బిజెపి పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఎన్.లక్ష్మీదేవి మరియు ఖాజీపేట మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ మహిళా మోర్చా అధ్యక్షురాలు. శోభాబాయ్. మహిళా మోర్చ. ప్రధాన కార్యదర్శి. అంబిక. కడప జిల్లా నాయకులందరూ. బిజెపి పార్టీ కడప జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో చలో రాజమండ్రి కార్యక్రమానికి కడప జిల్లా నుంచి. బిజెపి కడప జిల్లా. అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో బస్సు ఏర్పాటు చేసుకొని కడప నుండి చలో రాజమండ్రి కార్యక్రమానికి బయలుదేరారు

## ఏఎన్ఎమ్ ల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఏఎన్ఎంల అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 100 నుంచి 150 కి మీ దూరంలో ఉండే సచివాలయాలకు పంపరన్నారు రీ రిప్లై మెంట్ లో ఉన్న తమను వెంటనే గతంలో తాము పని చేస్తున్న హెల్త్ సబ్ సెంటర్ లకు పంపించాలని కోరారు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే కొంతమందినీ సదర ప్రాంతాలకు పంపించారని వారిని తిరిగి యధా స్థానంలోకి తీసుకురావాలని విన్నవించారు గత ప్రభుత్వంలో ఏఎన్ఎంలుగా ఉన్నవారికి జీఎన్ఎం శిక్షణ ఇప్పించి రెండు సంవత్సరాల నాలుగు నెలలు గడుస్తున్నా వారిని ఉంచడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదని ఆయనకు వివరించారు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి మండిపల్లి రంపచోటి ఏఎన్ఎం లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## వైభవంగా ఏం ఆర్ పీ ఏస్ ఆవిర్బవా వేడుకలు



**హిందూపూర్ టౌన్ (సూర్య వాస్తవం)**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 వ ఆవిర్భాభవ దినోత్సవం మరియు ఏం ఆర్ పీ ఏస్ వ్యవస్థాపక అధ్యక్షులు, లిమందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిలో ఏంఆర్పీఏస్ ఏంఈఎఫ్ తాలూకా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా ఏం ఆర్ పీ ఏస్ జెండా ఆవిష్కరణ చేసి, ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన మహనీయుల త్యాగాలను స్మరించుకొన్నారు. తదుపరి కేక్ కట్ చేసి మాదిగ దండోరా ఆవిర్భావ మరియు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన వక్తులు మాట్లాడుతు 30 ఏళ్లు సుదీర్ఘంగా ఎమ్మార్పీయస్ ఉద్యమానికి, మాదిగ జాతికి, అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటు, జాతి మొత్తాన్ని ఏక తాటిపై నడిపిస్తూ తన పోరాటాలతో ఎదురులేని శక్తిగా ఉద్యమాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ బలహీన, అణగారిన, అట్టడుగు వర్గాల, హక్కులకు సైతం నిరంతరం శ్రమిస్తున్న గొప్ప ఉద్యమకారుడని, కృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ నేపథ్యంలో పోరాటాలను, త్యాగాలను వక్తులు కొనియాడారు. కార్యక్రమ నంతరం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 18వ వార్డ్ కౌన్సిలర్, ఏం ఆర్ పీ ఏస్ తాలూకా అధ్యక్షులు సతీష్ కుమార్, ఏం ఆర్ పీ ఏస్ జిల్లా అధ్యక్షులు ఆంజినేయులు, ఏంఆర్పీఏస్ సీనియర్ నాయకులు శ్రీరాములు, నాగార్జున, నరసింహాలు, రాజీవ్ కాలనీ నరసా, జి ఎన్ నరసింహాలు, మద్దిపి అశ్వర్థ, బుల్లెట్ రవి, మోహన్ బాబు, సైకిల్ షాప్ అంజి, కొడిగేపల్లి రవి, శాసనకోట మహేష్, కొట్నూర్ రాజు, సడ్లపల్లి నాగరాజు, మేళాపురం నాగన్న, నాని, భార్గవ్, ఏం ఈ ఎఫ్ నాయకులు రిటైర్డ్ మండల విద్యాధికారి పెన్నయ్య, ఎస్టీ సంఘం నాయకులు వెంకటరమణ, మైనార్టీ సంఘం నాయకులు ఖలీం, అమిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు గురించి పాటు పడతా : ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) నియోజకవర్గం ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తానని స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఆదివారం మండలంలోని రాఘవరాజపురం పంచాయితీ గంగరాజు పురంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక గంగమ్మ పూజలలో యువ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజా ఆశయం కోసం నిరంతరం శ్రమిస్తానని తన రాజకీయ గురువు ముక్కరూపానంద రెడ్డి ఆశీస్సులతో నిరంతరం నియోజకవర్గాన్ని అన్ని కోణాలలో అభివృద్ధిచేసి తన వంతు సహకారాన్ని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తారని అన్నారు. ఇప్పటికే తమ రాజకీయ గురువు ముక్కారూపనంద రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తారని అన్నారు. ఐదు మండలాల్లో స్థానిక సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి మెరుగైన పరిపాలనకు శ్రీకారం చుట్టునున్నట్టు అరవ శ్రీధర్ అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యల పట్ల స్పందన చేపట్టి ప్రతి చిన్న విషయాన్ని చర్చించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును తప్పక అన్ని కోణాల్లో అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న త్రాగునీరు, సాగునీరు, వీధి రోడ్లు తోపాటు పలు మౌలిక వసతులను త్వరలోనే ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు



స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు.



## మాలేమార్పురం అరుంధతివాడలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న బత్యాల

**చిట్వేల్ సూర్య వాస్తవం :**రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం మాలేమార్పురం అరుంధతివాడలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ బత్యాల చంగల్ రాయుడు ఆదివారం నాడు పర్యటించిగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న భూములు, రోడ్లు, త్రాగునీటి, కరెంటు, స్కూల్ కి ప్రహరీ గోడ, రేషన్ కార్డులు, పింఛన్లు, అర్హులైన వారికి ఇండ్లను మంజూరు చేయించి మాకు వస్తది కల్పించాలి అంటూ చాలా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.బత్యాల గ్రామస్తులు అడిగిన అన్ని సమస్యలకు స్పందించి పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వీలైనంత తొందరగా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోండి



**పామిడి సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలో ఉన్నటువంటి వాసవి కళ్యాణ మండపం. నందు రేపు జరగబోయే లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్సలు.మరియు ఆపరేషన్ కొరకు ఎంపికైన వారికీ బెంగళూరు నందు శంకరనంద హాస్పిటల్.వారిచే చికిత్స చేయించబడునని క్లబ్బు వ్యవస్థాపక సభ్యులు తిరుపతి నాయుడు మరియు అధ్యక్షురాలు డాక్టర్ శాంతి ప్రియ ప్రకటన విడుదల చేశారు వచ్చిన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు రేషన్ కార్డు జిరాక్స్ గాని ఏదైనా ఐడెంటి కార్డు తీసుకొని రావాలన్నారు. అంతేగాక నీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వారికి అని తెలియజేసి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

## బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా చొరవచూపాండి



**అనంతపురం క్రైం సూర్య వాస్తవం:** బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా చొరవ చూపాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కులస్థులకు ఎస్సీ సర్టిఫికేట్లు అందేలా రాష్ట్ర, కేంద్రా ప్రభుత్వాలకు టిడిపితరపున లేఖ రాయాలని కోరారు. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ టిడిపి మా జాతికి ఎస్సి సర్టిఫికెట్లు అందేలా కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షుడైన ఐఎంఎం భాష మరియుఅనంతపురం జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం అధ్యక్షులు శిరిశాల అంజి,శిరిశాల రాం బాబు, బలగోల్ల చిన్న మారెన్న, ఎడవల్లి రమేష్,రాసుట్టి మధు,శిరిశాల మురళి, మోతి రాము,బలగోల్ల సురేష్ సిరివాటి శంకరయ్య సిరిగిరి జమ్మయ్య, మోతి రమణ, రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం ):**ఏమిగనూరు పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఆదివారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ సీఐ కేశవరెడ్డి, ఏడీఏ శ్రీనివాసరావు దుకాణాలలో రికార్డులను పరిశీలించారు.అనుమతి ఉన్న కంపెనీల పురుగు మందులు అమ్ముతున్నారా లేదా అన్న తదితర అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో స్థానిక ఏడీఏ ఎస్. మహమ్మద్ ఖాద్రీ, ఏవో ఎన్. మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## గో మూక దాడులను ఖండించండి

**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం ):**ముస్లింలపై గో మూక దాడులను, ఖండించాలని, ప్రజాతంత్ర వాదులను, లౌకిక వాదులను ,వామపక్షాలను అవాజ్ కమిటీ గా కోరారు.ఆదివారం ఆవాజ్ కమిటీ కార్యాలయంలో ఆవాజ్ నగర్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి. ఇక్బాల్ హుస్సేన్, ఎస్. ఎండి. షరీఫ్ లు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన, జూన్ 4వతేదీ నుండి ,దేశంలో పలుచోట్ల విద్వేష దాడులు, హింసాత్మక సంఘటనలు పెరిగిపోయాయన్నారు.ఈ గో గుండాల దాడులపై,ప్రముఖ ముస్లిం సంస్థలైన జమాతే ఇస్లామి హింద్ ,జమైత్ ఉలేమా ఈ హింద్ లు ,ప్రభుత్వం దృష్టికి తీసుకపోయినా కూడా, గో గుండాలపై ఎటువంటి చట్టపరమైన ,చర్యలు తీసుకోకపోవడం విచారకరం, అన్నారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలలో చోటు చేసుకుంటున్న ఈ వేధింపులు, మూక దాడుల, ఘటనలపై నిరసన గళాలు వినబడుతున్నాయి అని వారుతెలియజేశారు. గోవధకు పాల్పడ్డారంటూ ,నిరాధారమైన ఆరోపణలతో, వేధింపులకు గురిచేసి, చంపడం ,ఇళ్లను కూల్చివేయడం వంటి కిరాతకలకు, పాల్పడుతుండడం పై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని ,కేంద్ర ప్రభుత్వం లోని ప్రధాని మోడీ , హెూం మంత్రి అమిత్ షా లను కోరారు.




# ఇసుక అమ్మకాలు పారదర్శకంగా చేపట్టండి

### -సిద్ధవటం జ్యోతి ఇసుక స్టాక్ యార్డ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప జిల్లాలో గుర్తించిన ఇసుక స్టాక్ యార్డ్ ల వద్ద రేపటినుండి పటిష్టంగా, పారదర్శకంగా అమ్మకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు.ఆదివారం సిద్దవటం మండలంజ్యోతి గ్రామంలోని ఇసుక స్టాక్ యార్డును రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఇసుక విధాన నిబంధనల ప్రకారం ఇసుక అమ్మకాలు జరపాలని అధికారులకు ఆదేశించారు.ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. జ్యోతి ఇసుక స్టాక్ యార్డును మూడు పాయింట్లుగా ఏర్పాటు చేసుకొని రేపటి నుంచి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టాక్ యార్డ్ వద్ద మూడు షిఫ్టువిధానంలో మొదటి షిఫ్ట్ పంచాయతీ సెక్రటరీ రెండో షిఫ్ట్ షిఫ్ట్ డిజిటల్ అసిస్టెంట్ మూడో షిఫ్ట్ వెల్ఫేర్ సెక్రటరీలతో పాటు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉండాలన్నారు. ఇసుక స్టాక్ యార్డ్ పాయింట్ వద్ద టెంట్ ఏర్పాటు చేసుకుని పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఇసుక డిమాండ్ ను బట్టి అన్ని విధాలుగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గుర్తించిన ఇసుక స్టాక్ యార్డ్ ల వద్ద 24 గంటలు పర్యవేక్షణ ఉండేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే జ్యోతి గ్రామంలో లోని గ్రామస్తులతో కలెక్టర్ ముచ్చటించారు. గ్రామంలోని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.త్రాగునీరు, శానిటేషన్, క్లాప్ మిత్ర వంటి అంశాలపై ఆరా తీశారు. గ్రామంలోని స్ట్రీట్ లైట్లపై ఆరా తీసి పగటి పూట స్ట్రీట్ లైట్ వెలుగ కుండా చూసుకోవాలని సూచించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద ఎక్కువగా నీరు నిలిచి చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలపడంతో కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపాలని డిజిటల్ అసిస్టెంట్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మురుషా వల్లి, పోలీసు అధికారులు, సర్పంచ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గూగూడు కుళ్ళాయస్వామి ప్రథమ దర్శనం

**నార్పల సూర్య వాస్తవం:**మహిమాన్వితుడు గూగూడు కుళ్ళాయస్వామి ప్రథమ దర్శనం ఆదివారం రాత్రి కన్నుల పండవగా జరిగింది. కుళ్ళాయ స్వామి మకానం ముందు ఉన్న అగ్ని గుండం దగ్గర ఆలయ అర్చకులు ఉషేనప్ప, సాకీర్ చక్కెర చదివింపులు చేయగా అక్కడే ఉన్న వడ్డెర కులస్థులు పాత అగ్ని గుండాన్ని పేకలించారు .అనంతరం మకానంలోని కుల్లాయస్వామి ప్రతిమను గత బ్రహ్మోత్సవాలు, అనంతరం భద్రపరిచిన పెట్టె నుంచి అలయార్చకులు హుష్షేనప్ప బయటకు తీసి అఖండల జ్యోతి తో మకానం ముందుకు రాగా గూగూడు కుల్లాయస్వామి లభ్యమైన తిరుమల కొండన్న వంశీయులు రామిరెడ్డి,వెంకట రెడ్డి లు గులాబీ వస్త్రం ముందు కుళ్ళాయ స్వామి ప్రతిమ బంగారు ఆభరణాల తో కలిపి భక్తులకు చూపెట్టారు.ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న భక్తులు ఏడాది తరువాత తమ ఆరాధ్య దేవుడు కుల్లాయ స్వామి నీ చూసి పరవశించి పోయారు.కూళ్ళయ స్వామి గోవిందా అంటూ గ్రామము మారు మ్రోగెలాగా నినాదాలు చేశారు.ఆలయ పరిసరాలలో వేలాది జనంతో కిటకిట లాడింది.దీంతో కుల్లాయ స్వామి కి చెక్కెరచదివింపులు చేశారు.ప్రక్కనే ఉన్న ఆంజనేయ స్వామికి నారికేళం సమర్పించి దర్శనం చేసుకున్నారు.ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నీ సాకేతపురం శోభారాణి, ఎస్ఐ రాజశేఖరరెడ్డి, అర్చకులు హుషేనప్ప ,గ్రామస్తులు ఓబులేసు,రాజన్న,తదితరులు పాల్గొన్నారు.





# కర్నూల్ నగరంలో ఘనంగా మొట్టమొదటి రాష్ట్రస్థాయి గ్లోబల్ హ్యూమన్ రైట్స్ సమావేశం

**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):** కర్నూల్ నగరంలోని రాజ్ విహార్ సమీపంలో గల అంబేద్కర్ భవన్లో ఆదివారం నాడు గ్లోబల్ హెూమం రైట్స్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాసాల కోనయ్య నేషనల్ చైర్మన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ హ్యూమన్ రైట్స్సమాజంలోని ప్రతి మానవునికి ఉపయోగపడాలని దృఢ సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మానవాళి హక్కులను కాల రాయాలనుకునే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.మరియు స్త్రీలు,చిన్నపిల్లలు, వృద్ధులులైంగిక వేధింపులకు గురైనట్లయితే మా సంస్థవారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి పక్షాన న్యాయపోరాటం చేసి బాధితులకు న్యాయం జరిగేంత వరకుఅండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో మూర్తి జాతీయ సలహాదారు ఆంజనేయులు, నేషనల్ డైరెక్టర్,ఎంజి సోమనాథ్ కర్నూలు జిల్లా చైర్మన్,మల్లెపోగు శ్రీనివాసులు,షేక్షావలి జిల్లా ప్రధాన కార్యదర్శి,టి.రాజశేఖర్ మీడియా వింగ్ చైర్మన్,కర్నూల్ సిటీ సభ్యులు సుదర్శన్,రాజు, ఎర్రన్న, బాబు,మరియు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతినిధులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలి

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును తొలగించి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో కోర్స్ కొనసాగింపు?

### -రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ కొనసాగించాలి

### -ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయిస్వామి

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చేరుటకు డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. ఆ నోటిఫికేషన్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును ఎత్తివేస్తున్నట్టు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంభరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు కోసం బీకాం జనరల్ కోర్సును చాలామంది విద్యార్థులు చదవడానికి శ్రద్ధ చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ తొలగిస్తున్నట్లు ప్రకటిస్తూ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగిస్తున్నారు. అలా చేయడంవల్ల ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు లేక మూతపడుతున్నటువంటి పరిస్థితి ఆంధ్ర ప్రదేశ్ లో కనపడతా ఉంది. ఈనెల 10వ తేదీ నుంచి డిగ్రీ ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగుతున్న సందర్భంగా ఇప్పటికి ఆన్లైన్లో రిజర్వేషన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ ఆప్షన్ కనిపియడం లేదు. కానీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మాత్రం బీకం జనరల్ కోర్స్ సాక్ష్యం కనబడతా ఉంది.. కావున దీనిపైన తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలని కోరుచున్నాము. 10వ తేదీ నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న సందర్భంగా ఇప్పటిలోపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోసం కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు



# ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా 6 వైద్య కళాశాలలు

### –ఇందులో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే 3 కళాశాలలు రానున్నాయి.

**అమరావతి, సూర్య వాస్తవం:**
పాడేరు, మదనపల్లి, ఆదోనిలలో ప్రభుత్వ వైద్య కళాశాలలకు, చిత్తూరులోని తిరుపతిలో అన్నాగౌరి వైద్య కళాశాల, పులివెందులలో వైయస్సార్ వైద్య కళాశాల, చిత్తూరులోనే ఆర్వీఎస్ కళాశాల కోసం దరఖాస్తులు వచ్చినట్లు జాతీయ వైద్య కమిషన్ తెలిపింది.పొరుగు రాష్ట్రం తెలంగాణలో కొత్తగా 11 వైద్య కళాశాలలు రాబోతున్నాయి. ఇందులో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే 8 కళాశాలలు రానున్నాయి.గద్వాల,మెదక్,ములుగు,మహేశ్వరం, నర్సంపేట,కుత్బుల్లాపూర్,యాదాద్రి భువనగిరి,నారాయణపేటలో ప్రభుత్వ వైద్య కళాశాలల కోసం దరఖాస్తులు వచ్చినట్లు జాతీయ వైద్య కమిషన్ వెల్లడించింది. ప్రైవేటులో నిజామాబాద్ నుంచి సిస్ట క్రిస్టియన్ వైద్య కళాశాల,రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం జాఫర్‌ఘడ్‌లో నోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్,సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరువు సమీపంలోని చిట్కుల్‌లో రాజరాజేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుంచి దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా మొత్తం 113 వైద్య కళాశాలలను కొత్తగా ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు వచ్చినట్లు ఎన్ఎంసీ పేర్కొంది.





# కర్ణాటకలో రోజురోజుకు పెరుగుతున్న డెంగ్యూ కేసులు

మెడికల్ ఎమర్జెన్సీగా ప్రకటించి పరీక్షలు ఉచితంగా నిర్వహించాలని కర్ణాటక అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఆర్ అశోక్ ఆదివారం ప్రభుత్వాన్ని కోరారు.డెంగ్యూ వ్యాప్తిని పర్యవేక్షించడానికి.. నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి తాలూకాలో టాస్క్‌ఫోర్స్ మరియు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ.. 'జనవరి నుంచి రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. డెంగ్యూతో ఇద్దరు చిన్నారులు మృతి చెందుతున్నారు. ప్రతిరోజు డెంగ్యూతో మూడు నుంచి నాలుగు మరణాలు నమోదవుతున్నాయి. ఇది బాధాకరం. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నా.. ప్రభుత్వం మాత్రం సరిగ్గా స్పందించడం లేదు." అని వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష నేత ఆర్ అశోక్ ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. వైద్యులతో సమావేశమైన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 100 శాంపిల్స్ పరీక్షించగా 13-14 శాతం డెంగ్యూ పాజిటివ్‌గా తేలిందని ఆయన వెల్లడించారు. కో-మోర్బిడిటీ ఉన్నవారిలో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని నివేదికలు వెల్లడైనట్లు తెలిపారు. తనకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో రెండు లక్షల మందికి పైగా డెంగ్యూ సోకినట్లు అంచనా వేశారు. విచారణకు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలన్నారు. పరీక్ష కోసం రూ. 600-1,000 వసూలు చేస్తున్నారని.. పేద ప్రజలు పరీక్షలు చేయించుకోకపోతున్నారని తెలిపారు



# విద్యార్థులే లక్ష్యంగా ఈ-సిగరెట్ల విక్రయం

హైదరాబాద్: నగరంలో పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులే లక్ష్యంగా నిషేధిత ఈ-సిగరెట్లు విక్రయిస్తున్న తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ జాఫర్(25)ను అరెస్ట్ చేసినట్టు టీజీన్యాబ్ డైరెక్టర్ సందీప్‌శాండిల్య శనివారం తెలిపారు. నిందితుడి నుంచి రూ.8లక్షల విలువైన ఇ-సిగరెట్ల పరికరాలు స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థికో కోడ్ కేటాయించి వీటిని చేరవేస్తున్నట్టు టీజీన్యాబ్ పోలీసులకు సమాచారం అందగానే డీఎస్పీ చల్లా శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, ఎస్సై షేక్ బురాన్, కాలాపత్తర్ పోలీసులతో కలసి ఈ గుట్టు రట్టు చేశారు. ప్రధాన నిందితుడు మహ్మద్ జాఫర్ బైక్‌ట్యాక్సీ డ్రైవర్. షేక్‌పేట్ నివాసి అహ్మద్‌తో కలసి విద్యార్థులకు ఈ-సిగరెట్లు చేరవేసేలా ఒప్పంద కుదుర్చుకున్నాడు. ప్రముఖ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల పేరు రాస్తే దొరికిపోతారనే ఉద్దేశంతో ఒక్కొకరికి ఒక్కో కోడ్ కేటాయించారు. వాట్సాప్ గ్రూపులు సృష్టించి వివిధ రకాల బ్రాండ్లతో పిల్లలకు దగ్గరయ్యారు. ఈ-సిగరెట్/వేప్స్ కొనుగోలు చేసే వారికి వాట్సాప్ ద్వారా సందేశం పంపుతున్నారు. తాము కేటాయించిన కోడ్, సందేశంతో సరిపోల్చుకున్నాకే రంగంలోకి దిగుతున్నారు. పోలీసుల కంటబడకుండా విద్యార్థులు సూచించిన ప్రాంతాల్లోనే అందజేస్తున్నారు. యూపీఐ వాలెట్ ద్వారా నగదు లావాదేవీలు చేస్తున్నారు. టీజీన్యాబ్ ఫోన్ నంబరుకు వచ్చిన సమాచారం ఆధారంగా నిఘా ఉంచిన పోలీసులు జాఫర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నివాసంలో 538 ఇ-సిగరెట్లు/వేప్స్ స్వాధీనం చేసుకున్నారు. సెల్‌ఫోన్‌లో 30 మంది విద్యార్థుల వివరాలు సేకరించారు. ఒక్కో ఈ-సిగరెట్/వేప్స్ రూ.500కు కొనుగోలు చేసి రూ.2000-3000కు విక్రయిస్తున్నాడు. ఈ-సిగరెట్లకు అలవాటుపడిన పిల్లలు మరింత కిక్ కోసం తరువాత గంజాయికి అలవాటుపడుతున్నట్టు దర్యాప్తులో గుర్తించారు. నగరాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు పౌరులు మత్తుపదార్థాల సమాచారాన్ని 87126 71111 నంబరుకు అందజేయాలని కోరారు.

# ఏపీలో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టంకడతారు-కేవీపీ

కేవీపీ రామచంద్రరావు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ కేబినెట్‌లో పనిచేసిన అప్పటి మంత్రులు,ఎంపీలు ఇప్పటికీ నాతో టచ్‌లో ఉన్నారని కేవీపీ రామచంద్రరావు అన్నారు. కొందరు కాంగ్రెస్‌లోకి రావడానికి ఆసక్తిచూపుతున్నారు. వైఎస్ ప్రజల గుండెల్లో ఇంకా బతికే ఉన్నారు. వైఎస్ 75వ జయంతిని మంగళగిరిలో ఘనంగా జరుపుతామని కేవీపీ అన్నారు.



# ఒక్క మెసేజ్‌తో సమస్య పరిష్కారం

## - ప్రజల కష్టాలు గుర్తించి అండగా నిలిచేవాడే అసలైన నాయకుడు
## -పాతికమంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన లోకేష్
## -జాతీయస్థాయి ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులు
## -రాజకీయ నేతలపై గౌరవం పెరిగిందంటున్న దివ్యాంగ విద్యార్థులు

**అమరావతి సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి:** అధికారమిచ్చింది ప్రజలకు సేవ చేయడానికే గానీ లేనిపోని బంధనాలు సృష్టించి ఇబ్బందుల్లో నెట్టడానికి కాదని నిరూపించారు విద్యా, ఐటీ మంత్రి నారా లోకేష్. అధికార యంత్రాంగాన్ని పరుగులు తీయించి...ఇక తమ భవిష్యత్తు ముగిసిపోయిందనుకున్న 25మంది ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు యువనేత లోకేష్. దివ్యాంగ విద్యార్థులకు ఎదురైన సున్నితమైన ఒక సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే వేగవంతంగా సమయస్ఫూర్తితో స్పందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. నాయకుడు అంటే అధికార దర్పాన్ని ప్రదర్శించడానికి కాదని, ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి వారికి అండగా నిలబడే సేవకుడిగా ఉండాలని చేతల్లో నిరూపించారు. లోకేష్ చొరవ కారణంగా దేశవ్యాప్తంగా ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సంస్థల్లో సీట్లు సాధించిన దివ్యాంగ విద్యార్థులు తమ జీవితాంతం లోకేష్ అన్న చేసిన సాయాన్ని గుర్తుంచుకుంటామని ఉద్వేగంతో చెబుతున్నారు. స్టాన్ ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత సంస్థలో ఎంబిఎ చేసిన లోకేష్.... చదువు విలువను గుర్తించి కష్టాల్లో ఉన్న విద్యార్థులకు బాసటగా నిలచారు. వందలాదిమంది పోలీసు భద్రత నడుమ పరదాలచాటున ఎన్నికలకోసమే బయటకొచ్చిన నాయకుడు ఒకవైపు, అధికారం వచ్చిన మరుసటి రోజునుంచే నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న నేత మరోవైపున చూసిన ప్రజలు ఇద్దరు నేతల మధ్య వ్యత్యాసాన్ని గమనిస్తూ ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

**మెసేజ్ పెట్టిన అర్థగంటలోనే స్పందించారు!**
**-పృథ్వీ సత్యదేవ్, విజయవాడ**

ఐఐటి, మద్రాసు అధికారులు సీటు తిరస్కరించాక ఏం చేయాలో పాలుపోలేదు. వెంటనే లోకేష్ అన్న కు వాట్సాప్ మెసేజ్ పెడితే అర్థగంటలో స్పందించారు.మా సమస్య పరిష్కారం అయ్యేవరకు పేషీ అధికారులు నిరంతరం ఫాలో అప్ చేస్తూనే ఉన్నారు. ఇక సీటుపై ఆశలు వదులుకున్న సమయంలో లోకేష్ సర్ భగవంతుడిలా అండగా నిలిచారు, ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను.

**మాలో కొండంత ఆత్మవిశ్వాసం, ధైర్యం నింపారు!**
**-తేజిత చౌదరి, తిరుపతి.**

లోకేష్ అన్న చేసిన సాయం మాలాంటి వారిలో కొండంత ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని నింపింది. ఇందుకు ముందుగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. సార్ చేసిన సాయంతో నా లక్ష్యాన్ని సాధించేందుకు మార్గం దొరికింది. సమస్య చెప్పగానే వెంటనే స్పందించి... ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకున్నారు. సార్ చేసిన సాయానికి ఎలా ధ్యాంక్స్ చెప్పాలో నాకు అర్థం కావడంలేదు. ఐఐటీ గౌహతీలో కంప్యూటర్ సైన్స్ జాయిన్ అవుతున్నా. ఇంజనీరింగ్ తర్వాత సివిల్స్ రాసి ప్రజలకు సేవచేద్దామని అనుకుంటున్నాను.

**మా భవిష్యత్తుకు బాటలు వేశారు!**
**-రఘునాథరెడ్డి, కడప.**



కౌన్సిలింగ్ అధికారులు కొర్రీ వేశాక ఇక మా భవిష్యత్తు ముగిసిపోయిందని భావించాం. లోకేష్ అన్న దృష్టికి తీసుకెళ్లినపుడు నేనున్నాను, అధైర్య పడొద్దు, సమస్య పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. నిరంతరం అధికారులతో మాట్లాడి జిఓ విడుదల చేసి మా భవిష్యత్తును కాపాడారు. ప్రస్తుతం నాకు ఎన్ఐటి, కాలికట్ లో సీటు వచ్చింది. ఈ ఆనందంలో నాకు నోట మాటలు రావడం లేదు. లోకేష్ అన్న చేసిన సాయాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటాం.

రాజకీయ నేతలపై గౌరవం పెరిగింది!
-స్నేహిత, నెల్లూరు

మంత్రిగా లోకేష్ అన్న పనివిధానం చూశాక రాజకీయ నాయకులపై నాకు గౌరవం పెరిగింది. మాటల్లో చెప్పలేని సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే లోకేష్ అన్న నా జీవితంలో వెలుగులు నింపారు. నాలాంటి ఎందరికో అండగా నిలిచారు. జీవో ఇచ్చారని చెప్పగానే నా ఉన్నత చదవులకు ఇక ఢోకా లేదని నమ్మకం కలిగింది. కౌన్సిలింగ్ లో 3వ రౌండ్ కే నేను సెలక్ట్ అయిపోయాను. బీటెక్ తర్వాత నేను ఎంటెక్ చేస్తాను. ఆ తర్వాత సాఫ్ట్ వేర్ సైడ్ వెళదామనుకుంటున్నాను. మంచి పేరున్న కంపెనీలో జాబ్ కొట్టడమే నా లక్ష్యం. లోకేష్ అన్న చేసిన సాయంతో నాపై మరింత బాధ్యత పెరిగింది.

లోకేష్ అన్న చొరవచూపకపోతే మా జీవితం ప్రశ్నార్థకం అయ్యేది!
-జ్యోతి, అనంతపురం

సార్ సాయం చేయకపోతే మా భవిష్యత్ ప్రశ్నార్థకమయ్యేది. లోకేష్ అన్న ఇంత త్వరగా స్పందించి జీవో విడుదల చేస్తారని ఊహించలేకపోయాం. సార్ చొరవచూపకపోతే మాకు ప్రతిష్టాత్మకమైన కాలేజీకి వెళ్లే అవకాశం వచ్చేదికాదు. అన్న చేసిన సాయానికి జీవితాంతం నేను, నా కుటుంబసభ్యులు రుణపడి ఉంటాము. సాఫ్ట్ వేర్ ఇంజనీరిర్ అవ్వాలన్నది నా కల. నన్ను ఇంత దాన్ని చేసిన నా తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి. నా చదువు ద్వారా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలన్నదే లక్ష్యం.

**మా భవిష్యత్తును కాపాడారు!**
**-పి.నిస్మిత నెల్లూరు**

సీటు రాదని ఆశ వదిలేసిన సమయంలో లోకేష్ అన్న జీవో విడుదల చేసి మా భవిష్యత్ ను కాపాడారు. ఉన్నతాధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన మా సమస్య పరిష్కరించారు. ప్రఖ్యాత విద్యాసంస్థల్లో చదువుకునే అవకాశం కల్పించారు. మాపై అన్న పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాము. నాకు ఎన్ ఐటీ నాగపూర్ లో ఇంజనీరింగ్ సీటొచ్చింది. బీటెక్ తర్వాత ఇంకా ఉన్నత చదువులకు వెళతాను. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే నా లక్ష్యం.

**లోకేష్ అన్న దేవుడిలా ఆదుకున్నారు!**
**-మోక్షశ్రీ , అనంతపురం**

ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఉన్నత చదువుకి అవకాశం రాదేమోనని డిసైడ్ అయిపోయాం. నారా లోకేష్ అన్న దేవుడిలా మమ్మల్ని ఆదుకున్నారు. పై చదువులకు దారి చూపించారు. ఐఐటీ నాగపూర్ లో కెమికల్ ఇంజనీరింగ్ జాయిన్ కాబోతున్నాను. ఆ తర్వాత ఎంటెక్ చేసి మంచి జాబ్ కొట్టాలన్నదే నా లక్ష్యం. సార్ రుణం ఎప్పటికీ తీర్చుకోలేము. బాగా చదువుకుని నా కుటుంబానికి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తాను.

**జీవితాతంతం రుణపడి ఉంటాం!**
**-రాణి, కాకినాడ**

నారా లోకేష్ అన్న చేసిన సాయానికి నేను జీవితాంతం రుణపడి ఉంటాను. మొదట మేము హోప్స్ వదిలేశాము. అన్న చొరవ చూపడం వల్లే సమస్య పరిష్కారమైంది. నాకు ఐఐటీ ఖరగ్ పూర్ లో ఇంజనీరింగ్ సీటొచ్చింది. సివిల్ సర్వెంట్ అవ్వాలనుకుంటున్నాను. సమాజానికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం. మా భవిష్యత్ కు భరోసా కల్పించిన లోకేష్ అన్న కి ధ్యాంక్స్ చెప్పుకుంటున్నాను.

**వేగంగా స్పందించి భవిష్యత్తు కాపాడారు**
**-రేష్మిత, ఎనికేపాడు**

ప్రభుత్వ పరంగా వేగంగా స్పందించి మా చదువులకు ఆటంకం కలగకుండా భవిష్యత్తును కాపాడారు. లోకేష్ అన్న చేసిన సాయం జీవితంలో మర్చిపోలేము. నేను ఐఐటీలో చదువుకునేందుకు వెళుతున్నానని మా అమ్మనాన్నలు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఐఐటీ శ్రీసిటీలో నాకు సీటొచ్చింది. ఇంజనీరింగ్ తర్వాత పై చదువులు చదివి పేరొందిన కంపెనీల్లో ఉద్యోగం సాధించాలన్నదే నా లక్ష్యం.

**నా కలను లోకేష్ సాకారం చేశారు**
**-గోకుల్ సాయి, గుంటూరు**

ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకోవాలనే నా కలను నారా లోకేష్ అన్న సాకారం చేశారు. ఆయనకు నేను , నా కుటుంబ ఎప్పటికీ రుణపడి ఉంటాము. అన్న చొరవ తీసుకోకపోతే మాకు సీట్లు వచ్చేవి కాదు. మా భవిష్యత్ కు లోకేష్ అన్న కొండంత అండగా నిలిచారు. నాకు ఎన్ ఐటీ, తాడేపల్లి గూడెంలో సీటొచ్చింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్నదే నా కల.

**లోకేష్ అన్న ...వ్యక్తిగతంగా చొరవ తీసుకున్నారు!**
**-పిఎస్ భరధ్వాజనాయుడు, తాళ్లవలస.**

మార్కులలిస్టు లోపాలపై అధికారులు అభ్యంతరం చెప్పాక తీవ్ర మానసిక వత్తిడికి గురయ్యాం. సీటుక్ క్యాన్సిల్ అవుతుందేమోనని ఢీలా పడ్డాం. లోకేష్ అన్న పర్సనల్ కేర్ తీసుకుని సమస్య పరిష్కరించారు. అన్న చూపిన చొరవతో మాకు ధైర్యం వచ్చింది. సీటు వచ్చిందని సమాచారం వచ్చాక మా కుటుంబం మొత్తం ఆనందంలో మునిగిపోయాం. చదువు పూర్తయ్యాక లోకేష్ అన్న ను స్ఫూర్తిగా తీసుకుని మంచి ఉద్యోగం సాధించి ప్రజలకు సేవచేస్తాను.

మంత్రి లోకేష్ చొరవతో విడుదల చేసిన జిఓ కారణంగా జాతీయస్థాయిలో సీట్లు సాధించిన విద్యార్థుల వివరాలు:

1. ఎం.పృథ్వీ సత్యదేవ్, విజయవాడ, ఐఐటి, మద్రాస్.
2. ఎన్. స్నేహిత, నెల్లూరు, ఐఐటి, కాన్పూర్.
3. ఎ.తేజిత చౌదరి, తిరుపతి, ఐఐఐటి, గౌహతి.
4. పి.నిష్మిత, నెల్లూరు, ఎన్ఐటి, నాగపూర్.
5. సి.రఘునాథరెడ్డి, విజయవాడ, ఐఐటి, క్యాలికట్.
6. ఎం.మోహన్ నాగమణికంఠ, రాజమండ్రి, ఎన్ఐటి, జలంధర్.
7. బి.విజయరాజు, పామర్రు, ఐఐటి, తిరుపతి.
8. కె.ప్రశాంత్, కర్నూలు, ఎన్ఐటి, సిల్చార్.
10. జి.కృష్ణసాయి సంతోష్, విజయవాడ, ఎన్ఐటి, సూరత్కల్.
11. జి.వంశీకృష్ణ, రాజమండ్రి, ఎన్ఐటి, వరంగల్.
12. వి.వేదచరణ్ రెడ్డి, కర్నూలు, ఐఐటి, మద్రాసు.
13. నాయుడు రక్షిత్, నెల్లూరు, ఎన్ఐటి, నాగాల్యాండ్.
14. ఇ.మహీధర్ రెడ్డి, పెనమలూరు, ఐఐటి, ఇండోర్.
15. డి.మోక్షశ్రీ, అనంతపురం, ఎన్ఐటి, నాగాల్యాండ్.
16. పి.దినేష్, రాజమండ్రి, ఎన్ఐటి, కురుక్షేత్ర.
17. జె.మనోజ్ కుమార్, బి.కోట, ఐఐటి, గోవా.
18. సిహెచ్ శివరామ్, నందిగామ, ఐఐటి, అగర్తల
19. బి.అబిజిత్, విజయవాడ, ఎన్ఐటి, అరుణాచల్ ప్రదేశ్.
20. జి.రాణి, కాకినాడ, ఐఐటి, ఖరగ్ పూర్.
21. కె.గోకుల్ సాయి, గుంటూరు, ఎన్ఐటి, తాడేపల్లిగూడెం.
22. ఎం.అభిలాష్, విజయవాడ, ఐఐటి, తిరుపతి.
23. ఎం.అర్జున్ కుమార్, గుంటూరు, సెకండ్ రౌండ్ కు దరఖాస్తు.
24. ఆర్ఎస్ భరద్వాజ నాయుడు, తాళ్లవలస, ఎన్ఐటి, సిల్చార్.
25. జి.రేష్మిత, ఎనికేపాడు, ఐఐటి, తిరుపతి.



ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు







## కప్పట్రాళ్ల హత్య కేసు....

# నిర్దోషులుగా ప్రకటిస్తూ హైకోర్టు సంచలన తీర్పు




**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):** అప్పటి ఉమ్మడి ఏపీలో సంచలనం సృష్టించిన కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల హత్యాకాండకు సంబంధించి హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.ఫ్యాక్షన్ గొడవల్లో 11 మంది హత్యకు గురి కాగా.. ఈ కేసులో జీవిత ఖైదు పడిన దోషులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది. మద్దిలేటి నాయుడు, దివాకర్ నాయుడు సహా 17 మంది నిర్దోషులుగా ప్రకటించింది. నిందితులకు ఆదోని కోర్టు విధించిన జీవిత కారాగార శిక్షను రద్దు చేసింది. నేర నిరూపణకు నిందితులపై పోలీసుల సాక్ష్యాధారాలు నమ్మశక్యంగా లేవన్న వారి తరఫు న్యాయవాదుల వాదనతో ఏకీభవించిన ఉన్నత న్యాయస్థానం వారికి విముక్తి కల్పించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తితో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది,




ఆరోగ్య శ్రీ ప్రదాత 75వ జయంతి మహోత్సవము
నీ ప్రస్థానం... కరువుకి చరమగీతం ...
నీ పాలన... సంక్షేమానికి చిరునామా...
నీ సంతకం...అభివృద్ధికి వీలునామా ...
నీ నవ్వు ... స్వచ్ఛతకు రాజముద్ర ...
నీ మాట... విశ్వసనీయతకు బాట ...
నీ రూపం...ప్రజలగుండెల్లో పదిలం ...
నీ కాలం ... కాలం ఉన్నంత కాలం ...
మరపురాని మహానేత
డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి
ప్రజల కష్టాలు కడతేర్చి, జనం గుండెల్లో నిలిచి,
అభివృద్ధి – సంక్షేమం రెండుకళ్ళుగా పాలించి,
రేపటి తరాల ఉన్నతి కోసం అహర్నిశలూ పనిచేసిన దార్శనికుడా...
నీ చిరునవ్వులు ప్రజల మోముపై చిరకాలం నిలిచేలా
మా ప్రయత్నం కొనసాగిస్తాం...
యన్. ఆరిఫ్ అలి
పి.సి.సి మాజీ సమన్వయ కర్త (యం.వి)
కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా.